నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 21 మార్చి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల

# ప్రాణాలతో బెట్టింగ్!!

- యాప్‌లతో క్రికెట్ బెట్టింగ్‌ల జోరు
- ఉచ్చులో చిక్కుకున్న యువత
- ఎన్నికల నియమావళి వచ్చినా రహస్యంగా ఫోన్ల ద్వారా బెట్టింగులు
- చోద్యం చూస్తున్న అధికారులు
- పోలీస్ నిఘా అంతంతమాత్రమే



పామూరు, మేజర్‌న్యూస్: క్రికెట్ అంటే చాలామంది ఇష్టపడతారు. ఐపిఎల్ అంటే యువతకు అంతులేని ఆనందం అయితే కొందరు ఇదే అవకాశంగా భావించి కొందరు సెల్ ఫోన్లలో ఆన్లైన్ యాప్‌లను ఎక్కించి రహస్యంగా క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతుంది. ఒకపక్క ఎన్నికల కోడ్ వచ్చి నియమ నిబంధనలతో పోలీస్ యంత్రాంగం అధికార యంత్రాంగం హడావుడి చేస్తుంటే మరో పక్క క్రికెట్ బెట్టింగ్ వ్యసనానికి గురవుతున్న యువత కొత్త మార్గాన్ని అనుసరిస్తూ మొబైల్ ఫోన్ లో క్రికెట్ బెట్టింగ్ కొనసాగిస్తూ వేలకు వేలు రూపాయలు తీవ్రంగా నష్టపోతున్నారు. పోలీస్ యంత్రాంగం ఈ రహస్య ప్రక్రియ బెట్టింగ్ ను నిలుపుదల చేయనందున ఇళ్లల్లో నుంచి దొరికినంత నగదు తీసుకువెళ్లి సెల్ ఫోన్లో క్రికెట్ బెట్టింగ్ పై ఆసక్తి చూపుతున్నారు. యువత చెడు మార్గంలో పోవడమే కాక కుటుంబ ఆర్థిక పరిస్థితులను చిన్నాభిన్నం చేస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారు. పోలీస్ అధికారులు చర్యలు తీసుకొని సెల్ ఫోన్లు వాడుతున్న యువత ఫోన్లపై నిఘా ఉంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే తప్ప ఈ రహస్య వ్యసనాలకు అడ్డుకట్ట ఉండబోదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఒంగోలుకు మాగుంట రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి వస్తున్నట్లు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలిపారు. సాయంత్రం 4 గంటలకు నగరంలోని రామ్ నగర్ రెండోలైన్‌లో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 22వ తేదీన ఉదయం 8.30కి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11.30కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో ఉంటారు. మధ్యాహ్నం 1.30కి ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.



12 లో...

## అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: దామచర్ల జనార్ధన్



12 లో...

## నవరత్నాలు పేరుతో నట్టేట్ట ముంచిన జగన్

### శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎం షరీఫ్

# రాజకీయ లబ్ధి కోసమే ప్రారంభోత్సవమా?!

- అసంపూర్తిగా సచివాలయం నిర్మాణ పనులు
- శిలాఫలకంలో పేర్ల కోసమే తాపత్రయం
- నిర్మాణం పూర్తి కాకుండానే అట్టహాసంగా ప్రారంభం






తర్లుపాడు, మేజర్‌న్యూస్: సచివాలయం అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను చూసి ఎమ్మెల్యే ఈ సచివాలయం పరిస్థితి ఏంటి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత నెల పదో తేదీన మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. సచివాలయ నిర్మాణ పనులు పూర్తి కాకుండానే ప్రారంభించడం రాజకీయాల అధికోసమే అంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. శిలాఫలకంలో అధికార పార్టీ నాయకుల పేర్ల కోసమే ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి సచివాలయాన్ని ప్రారంభించారామొన్నట్లుగా ప్రజలలో చర్చనీఅంశమైంది. సచివాలయం పూర్తి కాకుండా అధికారులు కూడా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలికి ప్రారంభించారు. అసంపూర్తిగా ఉన్న ఈ సచివాలయానికి పూర్తిస్థాయిలో తెలియదు కానీ పనులు పూర్తిగాని సచివాలయాన్ని మాత్రం ఎంతో పండువగా ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. సచివాలయానికి ఫ్లోరింగ్ పనులు, తలుపుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం వంటి పనులు చేయకుండానే ప్రారంభించారు. ఇలా అసంపూర్తిగా ఉన్న సచివాలయాన్ని ప్రారంభించడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో గ్రామ ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు సచివాలయ నిర్మాణ పనులు ఎక్కడి గొంగళి అక్కడే వేసినట్లు సామెతగా ఉంది. దీంతో సచివాలయ ఉద్యోగులు ఒక పాత డిప్పెపు పాఠశాలలోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పాఠశాలలో కనీసం మంచినీటి వసతి కూడా లేదు. వివిధ పనులపై వెళ్లిన ప్రజలకు కూడా సౌకర్యాలు లేకపోవడంతో అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ప్రారంభోత్సవానికి మార్కాపురం పంచాయతీ శాఖ అధికారి డి.ఆదినారాయణ కూడా హాజరయ్యారు. ఇటీవల పంచాయతీ నిర్మాణ పనులకు ఇసుకను తోలేందుకు కూడా పంచాయితీ ట్రాక్టర్లు అధికార పార్టీ నాయకుడు ఉపయోగించిన సంగతి పాఠకులకు విధితమే.

# ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు నిలుపుదల: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్:ఎన్నికల ప్రవర్తన నియమావళి అమ లులో ఉన్నందున ఫారం-6 దరఖా స్తులు మాత్రమే స్వీకరిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టర్ చాంబర్లో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై ఎలాంటి దరఖాస్తుల స్వీకరించేది లేదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.18 సంవత్సరాలు దాటిన యువతి, యువ కులకు ఓటు హక్కు కల్పించడానికి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తా న్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగ ణాలలో రాజకీయ పార్టీల ప్రచారం ఉండరాదని స్పష్టం చేశారు. హోర్డింగ్, ప్రచార బోర్డులు, గోడపత్రాల ద్వారా ప్రచారం చేయరాదని ఆయన తెలిపారు. మునిసిపాలిటీలలోని హోర్డింగ్ ల ద్వారా రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతులు లేవన్నారు. కేవలం జాతీయ రహదారుల వెంట హోర్డింగ్ లతో ప్రచారం చేసుకోవచ్చన్నారు.ఆర్ ఓ లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా అనుమతులు ఇస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు వెంట తీసుకువెళ్లరాదని స్పష్టం చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామన్నారు.పార్లమెంట్, శాసనసభ ఎన్నికల కొరకు ఓటర్ల జాబితా సిద్ధమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. గతేడాది ఏప్రిల్ ఒకటి నుంచి నేటి వరకు ఓటర్ల జాబితా సవరణ కొరకు 2,22,48 దరఖాస్తులు వచ్చాయన్నారు. 1,82,400 దరఖాస్తులను ఇప్పటివరకు పరిష్కరించామన్నారు. 36,555 దరఖాస్తులను తిరస్కరించామని, మిగి లిన 3,453 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. మే నెలలో జరగనున్న ఎన్నికలకు యంత్రాంగం సంసిద్ధమవుతోందని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు కె.వి. రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, బి ఎస్ పి నాయకులు కె.కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఎన్ కోటేశ్వరరావు, వైసిపి నాయకులు బి మాల్యాద్రి టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో వి హెచ్ పి ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్. మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగారపురం లోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో రామనామ సంకీర్తన, క్రిష్ణుని పాటలు, వెంకటేశ్వరస్వామి పాటలు పాడి అనంతరం ముత్తయిదువులకి పండు తాంబూలం, ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో విన్నకోట దీపిక, గృహలక్ష్మి, లలిత,కళ, వెంకటరమణ,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సువర్చలా సమేత ప్రపత్త్యాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సుమారు 150 సం.ల చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ సువర్చలా సమేత ప్రపత్త్యాంజనేయ స్వామి వారి దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం దేవదాయ శాఖ మ్యాచింగ్ గ్రాంటు కోటి రూపాయల నిధులతో మాజీ శాసనసభ ఉపసభాపతి శాసనసభ్యులు కోన రఘుపతి చొరవతో ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో భాగంగా గత మూడురోజులుగా త్రయాహ్నికదీక్షతో నిత్య హోమాలు,అభిషేకాలు, అధివాసాలు, మహాశాంతి హోమం, పూర్ణాహుతి అనంతరం అత్యంత వైభవంగా బాలాలయస్థాపన జరిగింది.వైఖానసాగమోక్తంగా జరిగిన పూజా కార్యక్రమాలు దృక్సిద్ధాంత పంచాంగకర్త,పండిత శ్రీమాన్ ముత్తేవిశ్రీనివాస శశికాంత్ బృందంచే ఆలయ అర్చకులు శ్రీనివాసుల కృష్ణమాచార్యులు, భావనారాయణ, విఖనసమూర్తి,వినుకొండ శ్రీనివాసాచార్యులు, సత్యంబాబు,రామకృష్ణ భార్గవ పర్యవేక్షణలో జీర్ణోద్ధరణ కమిటీ సభ్యులు నెమలికంటి హనుమంతరావు, పూపాటి శ్రీకాంత్,మారుతి,కొలను మోహన్,దుద్దుకూరి హనుమంతరావు,వక్కలగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అడుగడుగునా కోడ్ ఉల్లంఘన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: సూర్య లంక బీచ్‌కి వెళ్లే రహదారిలో అగ్రికల్చర్ కాలేజ్ ఎదురుగా భారతదేశం యొక్క చక్రవర్తి ఎడ్వర్డ్ VII పట్టాభిషేకం జ్ఞాపకార్థం నిర్మించబడిన టౌన్ హాల్, 113 సంవత్సరాల తర్వాత ఇప్పటికీ దాని ఆకారాన్ని నిలుపుకుంది, పట్టణంలోని సెంటర్ స్టేజ్‌ను కలిగి ఉండి వినోద ప్రదేశంగా కొనసాగుతోంది. పేపర్ క్లబ్ కు రోజు సీనియర్ సిటిజన్స్, విద్యార్థులు వస్తుంటారు వెళ్తుంటారు అలాంటి ప్రదేశం లో భారతదేశం అంతటా ఎన్నికల కోడ్ అమలు ఉన్న నేపథ్యంలో మాజీ సభాపతి, శాసనసభ సభ్యుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, మూడు రాష్ట్రాలకు గవర్నర్ గా విధులు నిర్వహించిన కోన ప్రభాకర్ రావు విగ్రహానికి మోడల్ కోడ్ ఆఫ్ కాంట్రాక్ట్ వర్తించదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాలకు తూట్లు పొడుస్తున్న కింది స్థాయి సిబ్బంది. గాదె వెంకట్ రెడ్డి మార్గ్ ఆర్చి, కళా వేదిక పేరు కనపడకుండా తీసుకోవాల్సిన చర్యలు శూన్యం.




## 10వ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మార్చి 20న బుధవారం రోజున జిల్లా ఎస్పీ బాపట్ల పట్టణంలోని 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ని, బాలికల ఉన్నత పాఠశాలను, లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్ ను ప్రత్యక్షంగా సందర్శించి పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 108 సెంటర్లలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి ప్రతి సెంటర్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామని ఏదైనా అవాంఛనీయ సంఘ టన జరిగిన వెంటనే వారు ఆ పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష పేపర్లు స్టేషన్ నుండి బయలుదేరి పరీక్ష కేంద్రాల వద్దకు చేరేవరకు, జవాబు పత్రాలు పరీక్ష కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్ కు చేరేవరకు కావలసిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలియజే శారు.10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది వారి మొబైల్ ఫోన్ లను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకు రాకూడదని, మొబైల్ ఫోన్ లను పరీక్షా సమయానికి ముందుగానే భద్రంగా డిపాజిట్ చేయిం చాల్సిన బాధ్యత చీఫ్ ఇన్విజిలేటర్లదేనని సూచించారు.పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అలసత్వం వహించకుండా విధులు నిర్వహించాల ని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వారిపై శాఖాప రమైన కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. బాపట్ల డిఎస్పీ మురళీకృష్ణ, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికా ర్జునరావు, బాపట్ల పట్టణ సిఐ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అటహాసంగా జీవ ధ్వజ స్తంభ పునః ప్రతిష్ట



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పాతపట్నం లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పర మేశ్వర అమ్మవారి ధ్వజస్తంభ పున ప్రతి ష్ట కార్యక్రమం బుధవారం వైభవంగా జరి గింది ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు ఉదయం కాలం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా తగు చర్యలు తీసుకున్నారు అంతే కాకుండా ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు అమ్మవారిని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు రేపల్లె వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్,పట్టణ పుర ప్రముఖులు వైయస్సార్ పార్టీ నాయకులు ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ్ గుప్తా, కౌన్సిలర్ బొల్లిశెట్టి సత్యనారాయణ (పండు) మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల వెంకట పాండురంగారావు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పర్యవేక్షించారు.

## ప్రతి ఇంటికీ లబ్ధిచేకూరితేనే వైకాపాకు ఓటు వేయండి



నగరం, మేజర్‌న్యూస్ : రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారాన్ని స్థానిక మండల పరిధిలోని పెద్దవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీరంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బుధవారం వైకాపా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు, రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైకాపా తాజా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, నవరత్నాల్లోని ఏదో ఒక పథకం ద్వారా ప్రతి ఇంట్లో లబ్ది చేకూరిందని, అలా లబ్దిచేకూరితేనే ఓటు వేయమని అడిగే దమ్మున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డియని అన్నారు. అనంతరం దళితవాడలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘన నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, మాజీ ఎంపీపీలు చందోలు దేవదాసు, ప్రసాదం వాసుదేవ, వైస్ ఎంపీపీ తురుమెళ్ళ శ్రీను, పెద్దవరం మాజీ సర్పంచ్ కోట రాజ్‌కుమార్, వైకాపా నాయకులు బోయినపల్లి రాఘవరావు, కొలగాని శ్రీనివాసరావు, మండలంలోని ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గ దళితుల ఆత్మీయ సమావేశం పోస్టర్స్ ఆవిష్కరణ చేసినా దళిత సఘాలు ఐక్య వేదిక నాయకులు మార్చి 24 తేది, ఆదివారం,సా3.00గంలకి,క్లాత్ మర్చంట్స్ హాల్ నందు రేపల్లె నియోజవర్గ స్థాయి సమావేశాని జయప్రదం చేయాలని రేపల్లె నియోజకవర్గ దళితుల ఐక్యవేదిక ఏర్పాటు ఆహ్వానకమిటి సభ్యులు దారం సాంబశివరావు,జూలకంటి బుజ్జి లు కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం దళితుల ఆత్మీయ సమ్మేళనం గోడ ప్రతికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రేపల్లె నియోజకవర్గ పరిధిలో 45వేల ఓట్లు కలిగి ఓటర్ల జాబితాలో పెద్ద సంఖ్యలో ఉన్న దళితుల ఐక్యత కొరకు,భవిష్యత్తులో అని రంగాలో దళితులు అభివృద్ధికొరకు ఒక వేదికగా ముందుకు వెళ్లడానికి, దళితులులో ఉన్న వివిధ రాజకీయ పార్టీలలో ముఖ్యులు,ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్-బాబూజగ్జీవన్ రామ్ యువజన సంఘాలు,దళిత ఎంప్లాయిస్ ఫెడరేషన్స్,రేపల్లె నియోజకవర్గ పరిధిలో వివిధ విభాగాలలో సంఘాలలో ప్రముఖులుగా ఉన్న దళితులు అందరితో ఉమ్మడిగా జరిగే దళితులు ఆత్మీయసమావేశంలో రేపల్లె నియోజవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న ఎస్సి మాదిగ-మాలల ఐక్యతకొరకు, దళిత గ్రామాలు అభివృద్ధి కోరకు,కీలక పదవుల్లో దళితులుకి రాజకీయ ప్రాధన్యత ఓట్లు సంఖ్య ప్రకారం పెరిగే లా ఉమ్మడిగా చర్చించి ముందుకు వెళ్ళతామని అన్నారు. దళితులు హక్కులు సాధనకోసం రేపల్లె నియోజకవర్గంలో దళితుల ఐక్యత, అభివృద్ధి, సమానత్వం కోసం జరిగే ఆత్మీయసమావేశానికి అందరు హజరు కావలన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు ఆహ్వాన కమిటీ నాయకులు వివిధ సంఘాలలో ఉన్న నాయకులు జి.ప్రశాంత్ ఎం.సుధా చంద్రహసన్,కొన.శ్రీను, నాగేశ్వరరావు,కె.సజ్జనరావు, ఏ.నాగేశ్వరరావు,కె.ప్రతాప్,ఏ.కిరణ్, జి.కుమార్, సిహెచ్. మణిలాల్, కె.మస్తాన్, రామారావు, టి.శ్యామ్ పాల్గొన్నారు.

# 27న ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకల వివరాల కరపత్రికను బుధవారం ఉదయం సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణ నందు శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సకల కళల సమాహారం' నాటకం అని, అటువంటి నాటక రంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, నేటి సాంకేతిక యుగంలో పౌరాణిక నాటకరంగ బలోపేతానికి శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనుమాల రాఘవులు మాట్లాడుతూ 27వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు తమ సంస్థ ఆధ్వర్యంలో సి వి యన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ కళా ప్రాంగణంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని వారు తెలిపారు. ముందుగా చందు డాన్స్ అకాడమీ వారిచే నృత్య ప్రదర్శనలు జరుగుతాయని, తదుపరి జరిగే సభా కార్యక్రమ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భక్త చింతామణి (లవ్ సీన్) శ్రీ రామాంజనేయ యుద్ధం, సత్య హరిశ్చంద్ర (వారణాసి ఘట్టం) ప్రదర్శనలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆగమ వేద పండితులు పరాంకుశం కేశవాచార్యులు, ఆత్మీయ అతిథులుగా నరసం గౌరవ అధ్యక్షురాలు తేళ్ల అరుణ, నాగభైరవ సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ప్రరసం అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు తదితరులు హాజరుకానున్నారనివారు తెలిపారు.

ఈ కరపత్ర ఆవిష్కరణలో లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, అసోసియేషన్ ప్రతినిధులు చిటితోటి బాబురావు, కొప్పోలు వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సింగయ్య, గుంటూరు సత్యనారాయణ, ఆదిపూడి నరేంద్ర, గోదాసు సుబ్బారావు, పిల్లి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు సమీపంలో మంగళవారం వెలుగు చూసింది. వివరాల్లోకెళితే ఒంగోలు, చీరాల జాతీయ రహదారిలో ఉప్పుగుండూరు సమీపంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఒంగోలు నుండి చీరాలవైపు వెళ్తున్న ఓ లారీ, ఎదురుగా వస్తున్న కారు రెండు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న నాగులుప్పలపాడు ఎస్సై బ్రహ్మనాయుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించారు. ముందుగా క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు కిమ్స్ కు తరలించారు.అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదానికి గల కారణాలపై ఎస్సై బ్రహ్మనాయుడు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనలో మద్రిపూడి మండలం గుండ్ల సముద్రం గ్రామానికి చెందిన కోవెలకుంట్ల శివకృష్ణ (33) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరుల వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధులు విప్లవ వీరులు షహీద్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలతో పాటు సదస్సులు నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం నాడు ఒంగోలులోని భగత్ సింగ్ కాలనీలో భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కెఎఫ్ బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం తునప్రాయంగా అర్పించిన త్యాగధనులు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ దేవ్ లు అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థలను కాపడుకుందామని, విభజన హామీలు అమలు కోసం సంఘటితం అవుదామని అన్నారు.అమరుల వర్ధంతి కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంబీ శ్రనివాసులు, నగర నాయకులు వెంకటరావు, ప్రభు, వెంకటేష్, మహిళ సంఘం నాయకురాలు విజయమ్మ పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ సెంటర్లో గల శ్రీ సర్వ సిద్ధి వినాయక స్వామి దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన 22 వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిపించి భక్తాదులకు భోజనాలు భారీగా ఏర్పాటు చేశారు. తదుపరి మూడవరోజు బుధవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా ఈ మజ్జిగ కార్యక్రమం దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. దాతలు సహకరించిన యెడల ప్రతిరోజు పెట్టాలని వీరి ఆకాంక్ష ఈ కార్యక్రమంలో సర్వసిద్ధి వినాయక స్వామి కమిటీ కార్యవర్గ సభ్యుడు కసెట్టి మురళీకృష్ణ, సభ్యులు నిత్య, పూజా కమిటీ సభ్యుడు సూరే నాగేశ్వరరావు, అన్నదాన కమిటీ సభ్యుడు బోధనపు రామిరెడ్డి, చీతిరాల సురేష్ బాబు, గాయత్రి, పాల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన సదస్సు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వేటపాలెం పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో గ్రామంలోని సారస్వత నికేతనంలో బుధవారం పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోస్టుమాస్టర్ షేక్ రేష్మ మాట్లాడుతూ జనంలోకి మనం అనే సరికొత్త నినాదంతో ప్రజలకు పోస్టల్ డిపార్ట్మెంట్ తరపున ప్రజలకు అందిస్తున్న పలు రకాల పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

అలాగే వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పోస్టల్ ఖాతాలు విరివిగా ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, గంగాధర్ రావు, గ్రామంలోని పలువురు పెద్దలు, మహిళలు, పోస్టల్ ఏజెంట్స్, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలి: పఠాన్ రాజేష్



బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్ : బాపట్ల మండలం జీళ్ళలముడి గ్రామంలో ముస్లిమ్ పెద్దలతో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసెంబ్లీ అస్పిరెంట్ పఠాన్ రాజేష్, బాపట్ల మండల అధ్యక్షులు పల్లపట్ల శంకర్ రెడ్డి,సీనియర్ నాయకులు తాజుద్దీన్, సాగర్ శీలం, హమానుల్లా బెగ్, షేక్ కరిముల్లా, షేక్ నజుర్, హుస్సేన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముఖంపై మచ్చలు పోవాలంటే..? వారానికి ఓసారైనా ఆవిరిపట్టండి

ముఖంపై గల మచ్చలు తొలగిపోవాలంటే వారానికి రెండు సార్లు ముఖానికి ఆవిరి పట్టాలి. వస్తున్నది వేసవి కాలం కావడంతో ఎండలో తిరగడం ద్వారా చర్మం కమిలిపోతుంది. అలాంటప్పుడు చర్మం నిర్జీవంగా మారుతుంది. అందుకే ఏదైనా క్రీమ్‌ను ముఖానికి రాసుకుని మ ృదువుగా మర్దన చేసుకుని ఆవిరిపడితే చర్మం నిగారింపును సంతరించుకుంటుంది. చర్మానికి తేమనిస్తుంది. శరీరంలోని వ్యర్థాలను తొలగించుకోవాలంటే.. ఆవిరి స్నానానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుబాటులో లేనప్పుడు కనీసం ముఖానికైనా ఆవిరి పడితే మేలు. అయితే నీరు మరీ వేడిగా మసలుతున్నప్పుడు ఎక్కువ సమయం ఆవిరి పట్టకూడదు. అలా చేస్తే చర్మం ఎర్రగా కందిపోతోంది. ముఖం మీద విపరీతంగా మొటిమలున్నవారు ఆవిరికి దూరంగా ఉండటం మంచిది. ఆవిరి పట్టడం ద్వారా ముఖచర్మంలో రక్తకణాలు ఉత్తేజితమవుతాయి. రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. చర్మ కణజాలానికి సరిపడా ప్రాణవాయువు అందుతుంది.



## ఏపీ ఎస్ఎఫ్ఎల్ నెట్‌వర్క్‌లోని అన్ని బాక్స్‌లు సస్పెండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపీ ఎస్ఎఫ్ఎల్ నెట్‌వర్క్‌లోని అన్ని బాక్స్‌లు సస్పెండ్ చేయబడినట్లు ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ విభాగం తరపున రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని సంబంధిత ఎల్ఎంవోలు ఎంఎస్ఓలు కస్టమర్‌లకు తెలియజేయడంతో పాటు, ఇమేజ్ వెర్షన్ అప్‌గ్రేడేషన్ సాంకేతిక సమస్యను పరిష్కరించడంలో వారి సహకారాన్ని కోరినట్లు ఎన్నికల సంఘం మోడల్ ప్రవర్తనా నియమావళిని అనుసరించడానికి సమస్యను పరిష్కరించడానికి యుద్ధ ప్రాతిపదికన పని చేస్తున్న ఏపీ ఎస్ఎఫ్ఎల్ సాంకేతిక బృందం తదుపరి 48 గంటల్లో అప్‌గ్రేడేషన్ కార్యకలాపాలను పూర్తి చేయడం జరుగుతుందన్నారు.


**గ్రామ పంచాయితీ కార్యాలయము, బేస్తవారిపేట**

ఆర్.ఓ.సి.నెం. 10/2024 తేది : 20-03-2024

**బహిరంగ వేలం పాట నోటీసు**

ప్రకాశం జిల్లా, బేస్తవారిపేట మండలం, బేస్తవారిపేట గ్రామ పంచాయితీ 2024-2025వ సంవత్సరమునకు, ఈ దిగువ తెలిపిన దినసరి కూరగాయల మార్కెట్ మరియు బండ్లమిట్ట రోజువారి రుసుములు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలం పాట వేయుటకు తేది : 27-03-2024 బుధవారము ఉదయం 11:00 గంటల నుండి బేస్తవారిపేట గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద శ్రీయుత డివిజనల్ పంచాయితీ అధికారి, మార్కాపురం వారి సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించబడును. ఆయా పాటకు ఎదురుగా చూపబడిన ధరావత్తులు చెల్లించి, ఆయా పాటకు ఎదురుగా చూపబడిన సాల్వెన్స్ సర్టిఫికేట్ జతపరచి వేలం పాటలో పాల్గొనవచ్చును. వేలం పాట వాయిదా వేయుటకు లేక నిలుపుదల చేయుటకు పంచాయితీ కార్యదర్శి గారికి అధికారము కలదు. మిగిలిన విషయములు ఆఫీసు పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. నెం | వేలం పాటల వివరాలు | చెల్లించవలసిన ధరావత్తు | దాఖలు పరచవలసిన ఆస్తి ధృవీకరణ పత్రము |
|---|---|---|---|
| 1. | దినసరి కూరగాయల మార్కెట్ మరియు బండ్లమిట్ట రోజువారీ రుసుములు వసూలు చేసుకొనుటకు. | రూ. 10,000-00 | రూ. 1,00,000-00 |

షరతులు : 1) ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొన వలయును. 2) వేలము పాటలో పాల్గొను వారు గ్రామ పంచాయితీకి ఎటువంటి బకాయిలు ఉండరాదు. 3) పాటను జయించిన వారు రుసుము వసూలు చేసుకొనుటకు ఎలాంటి వివాదాలు ఏర్పడినను వాటిని వారే పరిష్కరించుకోనవలెను. 4) పాటను జయించిన వారు ఈ పంచాయితీ వారు కోరిన విధముగా 100/- రూాల స్టాంపు పై అగ్రిమెంటు వ్రాసి ఇవ్వవలయును. 5) పాటను జయించిన వారు పాట మొత్తంలో 1/3వ వంతు చెల్లించవలయును.

పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, బేస్తవారిపేట

## కోన బాపట్లలో మళ్లీ గెలుస్తాడు

### -సాంబ చెన్నకేశవ నాయుడు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల అభివృద్ధి కొనసా గాలంటే కోన రఘు పతిని శాసనస భ్యు లుగా గెలిపిం చుకోవాలని పిలుపు నిచ్చారు. సాంబ చెన్నకేశవ నాయుడు. మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి అవ్వాలని, ప్రజలకు శాంతి భద్రతలు, ప్రశాంతత చేకూరుతుందని, రైతులకు వ్యవసాయం అభివృద్ధి సాధ్యమని, సూర్యలంక బీచ్ పర్యాటక రంగం లో దేశ స్థాయిలో అభివృద్ధి చెందబోతుందని, డొమెస్టిక్ ఎయిర్పోర్ట్ వస్తుందని,జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు సదుపాయాల అభివృద్ధి జరుగుతుందని, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని.బాపట్ల విద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు బాపట్ల 16 వ వార్డు ఇన్చార్జి సాంబ చెన్నకేశవ నాయుడు.

## పోలీస్ కార్యాలయాలు తనిఖీ చేసిన ఎడిషన్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల సబ్ జైల్, పోలీస్ స్టేషన్ లను, పోలీస్ కార్యాలయాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పి టి.పి.విటలేశ్వర్. ఎన్నికల కోడ్ అమలులోకి ఉన్నందున బాపట్ల సబ్ జైల్ ను, బాపట్ల పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్లను, బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని, ఆర్మ్డు రిజర్వ్ కార్యాలయాన్ని, ఏమ్.టి కార్యాలయాన్ని సందర్శించి చుట్టూ వున్న పరిసరాలను, సిబ్బంది పనితీరును పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. అడిషనల్ ఎస్పీ మట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో పోలీస్ శాఖ విధులు చాలా కీలకమైనవని, పోలీస్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఎవరి విధులు వారు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం ముఖ్యమన్నారు. సరిహద్దులలోని చెక్ పోస్ట్ ల వద్ద ప్రతిఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు.

## ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే అనగాని





రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ధ్వజస్తంభ పున ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ మెండుగా ఉండాలని కోరినట్లు తెలిపారు.

## నేడు జయహో బీసీ సదస్సు

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణ క్లస్టర్‌లో గురువారం జయహో బిసి సదస్సు గురువారం సాయంత్రం ఐదు గంటలకు పార్టీ కార్యాలయంలో జరుగుతుందని పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు పాల్గొంటారని తెలిపారు. టిడిపి, బి.జె.పి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

# రైతులకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు: యార్లగడ్డ



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: దేశంలో రైతులకు,మహిళలకు, దళితులకు,గిరిజనులకు మరియు వెనుకబడిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు జరుగుతుందని ముఖ్యంగా రైతు ప్రయోజనాల కోసం కిసాన్ న్యాయ్ గ్యారెంటీ పథకం ప్రకటించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు యార్లగడ్డ గోపి అన్నారు.బుధవారం వేమూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ని ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ మణిపూర్ నుండి ముంబై వరకు 6,600 కిలో మీటర్లు భారత్ జోడో న్యాయ యాత్ర చేయడం జరిగిందని,ఈ యాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దేశ రైతాంగం కోసం కిసాన్ న్యాయ్ గ్యారెంటీ పథకాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కిసాన్ న్యాయ్ గ్యారంటీ పథకంలో మొత్తం 5 గ్యారంటీలు ఉన్నాయని వాటిలో మొదటిది రైతు పండించిన పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించేం దుకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.రెండవదిగా రైతులకు రుణమాఫీ చేసేందుకు శాశ్వత "వ్యవసాయ రుణమాఫీ కమిషన్" ను రూపొందిస్తాం అని హామీ ఇవ్వడం జరి గిందన్నారు. మూడోదిగా పంట నష్టపోయిన రైతుల బ్యాంక్ ఖాతాలో 30 రోజుల్లోపు పంట భీమా సొమ్ము జమ చేస్తాం మని నాలుగవదిగా రైతుల కోసం నూతన ఎగుమతి, దిగుమతి విధానాన్ని రూపొందిస్తామన్నారు. ఐదవదిగా రైతులు పండించిన పంటలకు జీఎస్టీ రహితంగా చేసేందుకు వ్యవసాయ సంబంధిత వస్తువుల పై, జీఎస్టీ ఎత్తివేయడం వంటి ఐదు గ్యారంటిలను దేశ రైతాంగం కోసం అమలు చేయడం జరుగుతుందని అందుకు కాంగ్రెస్ పార్టీ పటిష్ట చర్యలు తీసుకుంటూ మేనిఫెస్టోలో రూపొందించడం జరిగిందని యార్లగడ్డ గోపి తెలియజేశారు.రైతును రాజు చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కిసాన్ న్యాయ్ పథకాన్ని అమలు చేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా యువత ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు, దళిత గిరిజనుల అభివృద్ధి కోసం, మహిళా సాధికారత కోసం కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ఆయా వర్గాల అభ్యున్నతికి,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా గోపి తెలియజేశారు. కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా రైతాంగం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు అసెస్మెంట్ క్యాంప్



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ ఉత్తర్వులు మేరకు వేమూరు నియోజకవర్గంలోని విభిన్న ప్రతివావంతులైన చిన్నారులకు ఈనెల 22వ తేదీ శుక్రవారం జంపని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రోజ్ ల్యాండ్ తెలియజేశారు.బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో విభిన్న ప్రతిభావంతు లైన చిన్నారులను, పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వ శిక్షణ అభియాన్ ద్వారా అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించటంతో పాటు వారికి అవసరమైనటువంటి పరికరాలను అందించడం జరుగుతుందన్నారు.అసెస్మెంట్ క్యాంపును సద్వినియోగపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో ఉపాధ్యాయులు,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## పూర్వ విద్యార్థులకు శాంతి భవనానికి విరాళం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో అలమ్ని అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ట్రస్ట్ ఫర్ కాలేజ్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడుతున్న పూర్వ విద్యార్థుల విశ్రాంతి గృహ నిర్మాణానికి 1967-71 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు రు.10,41,116/- విరాళాన్ని అందజేసి కళాశాల పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. కళాశాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న డా.ఎం. ఎం.భాస్కరరావు, డా.కె.భాస్కర రావు, డా. ఎం. రమాదేవి, డా. సౌభాగ్యలక్ష్మి, డా.సి.హెచ్. శ్రీనివాసరావు, డా. వై.సాంబశివరావు తదితరులు విరాళాన్ని చెక్కు రూపంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.శ్రీనివాసరావుకు అందజేసినట్లు తెలిపారు. ఈ అలమ్ని హౌస్ నిర్మాణంలో పూర్వ విద్యార్థుల స్పందన అపూర్వమని,పూర్వ విద్యార్థులు పెద్ద యెత్తున స్పందించి విరాళాలిచ్చి ఈ భవన నిర్మాణానికి సహకరిస్తున్నారని, ఇది పూర్వ విద్యార్థుల విశ్రాంతి గృహంగా వినియోగించ బడుతుందని కళాశాల అసోసియేట్ డీన్ డా. వి. శ్రీనివాసరావు అన్నారు. ఈ విశ్రాంతి గృహం క్రింది అంతస్తు పూర్తి కాబడి ఫిబ్రవరి 11 వ తేదీన ప్రారంభించబడిందని, మొదటి అంతస్తుకు చెందిన 12 రూములు కూడా జూన్ నెల నాటికి పూర్తి కాబడుతాయని అన్నారు. భవన నిర్మాణం శరవేగంగా జరుగుతుండడంపట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన పూర్వ విద్యార్థులు డా. వి. శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు.

## వైసీపీ వార్డు సభ్యుని తోపాటు,50 కుటుంబాలు టీడీపీలో చేరిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామపంచాయతీ 16వ వార్డు సభ్యుడు వైయస్సార్సీపి నాయకులు వంగర వీరయ్య,మరో 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు.వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీ నుండి టీడీపీలో భట్టిప్రోలు గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరిన వారిలో వైసీపీ 16 వ వార్డు మెంబరు వంగర వీరయ్య,కొలుసు పోతురాజు, ఆరేపల్లి శంకరరావు,దామర్ల మోహనరావు,దామర్ల నాగరాజు, గుంజా లక్ష్మయ్య,దామర్ల యోగి,గుంజా నాగరాజు,వంగర చిదంబరరావు,బట్టు వాసు తో పాటు సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పనిచే యాలని నిశ్చయించుకొని వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.టీడీపీలో చేరిన వారికీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ రెట్టించిన ఉత్సాహంతో పార్టీకి అంకితభావంతో కృషి చేసి, రాష్ట్రంలో రామరాజ్య స్థాపనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మాజీ మండలపార్టీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కనపర్తి సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ముమ్మర తనిఖీలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం, బాపట్ల జిల్లాల సరిహద్దు గ్రామ మైన శంకరాపురం వద్ద ఎస్ఐ ఆంజనే యులు తమ సిబ్బందితో కలసి ముమ్మర తనిఖీలు చేప ట్టారు. అద్దంకి, దర్శి రోడ్డులో వెళ్లే వాహనాలను అపి తనిఖీ చేశారు. సర్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నగదు కంటే ఎక్కువ నగదు కల్గిఉన్నట్లు అయితే ఆ నగదును సీజ్ చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నంత వరకు ఇక్కడ పోలీస్ చెక్ పోస్ట్ కొనసాగుతుందని ఎస్ఐ తెలిపారు.

## 108 అంబులెన్సులో సుఖ ప్రసవం తల్లి బిడ్డ క్షేమం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామం నుండి జి కీర్తి అనే మహిళ బుధవారం 4.30సమయం లో ప్రసవ వేదనతో బాధ పడుతూ ఉంటే ఆశా వర్కర్ కమలమ్మ 108 సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న సిబ్బంది త్వరితవేగాన సంఘటన స్థలానికి చేరుకొని కీర్తి అనే మహిళను అంబులెన్స్ లో ఎక్కించుకొని తెనాలి గవర్నమెంట్ హాస్పిటల్ కి బయలుదేరారు మార్గమ ధ్యమున కొల్లూరు గ్రామం దగ్గరకు రాగానే పుటి నొప్పులు ఎక్కువ అవడంతో ఈఎంటి సుజాత అంబులెన్స్ ను పక్కన ఉంచమని,ఆశా వర్కర్ సహాయంతో సుఖ ప్రసవం చేయగా పండంటి మగ బిడ్డ జన్మించాడు. తల్లి బిడ్డను దగ్గరలో ఉన్న కొల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా మేనేజర్ బాల కృష్ణ 108 సిబ్బందిని అభినందించా రు.

## పూరిల్లు దగ్ధం బాధితుడుని ఆదుకున్న వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, మర్రుప్రోలువారి పాలెంకు చెందిన మున్నం చిన్న కొండలు రెడ్డి ఇల్లు అగ్నిప్రమాదం కు గురికాగా బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలసి వెళ్లి భాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ స్ఫూర్తితో ప్రజల్లో చైతన్యాన్ని నింపుతున్న కోట వెంకటేశ్వర రెడ్డి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 2024 లో జరిగే ఎన్నికలు ఎంతో కీలకమని ఏపీ ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ప్రశ్నించాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక , ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు.బాపట్ల ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బాపట్ల ఎన్జీ హెూమ్‌లో జరిగిన సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజా సంఘాల ఐక్య వేదిక పక్షాన ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీల పట్ల ప్రజల్లో తిరిగి చర్చించుటకు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలందరూ రాజకీయ పార్టీలతీతంగా చర్చించి ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న 2024 ఎన్నికలు ఎంతో కీలకమని ఈనేపథ్యంలో వైసిపి ,టిడిపి



,పాలక పార్టీలు సిపిఎం, సిపిఐ, జనసేన, బిజెపి వంటి ప్రతిపక్ష పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టాలని ఏపీకి ప్రత్యేక విభజన హామీలు అమలు గురించి ప్రజలు విస్తృతంగా చర్చించాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని ఈ 2024 కు నేడు 10 సంవత్సరాలు పూర్తయిన నేటికీ ఆనాటి ఏపీ రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చటంలో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో వైఫల్యాలు చెందాయి అన్నారు.ఏపీ సమగ్ర అభివృద్ధికి హెూదా కీలకమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, కడప లో ఉక్కు ఫ్యాక్టరీ, ఉత్తరాంధ్ర, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయ కుండా నిలుపుదల చేయాలని, రాయ లసీమలో వెనుకబడి ప్రాంతాలు అభి వృద్ధి లాంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు.ఈ 2024 ఎన్నికలు ఎంతో కీలకమని రాష్ట్ర కేంద్ర భవిష్యత్తును నిర్వహిస్తాయని ఓటర్లు ఆనాటి రాష్ట్ర విభజన హామీలను అమలు చేయమని అడగాలని అన్నారు.అదేవిధంగా ప్రజాస్వామ్యానికి పంచ ప్రమాదాలైన ధనము కులము, మతము, మద్యం, నేరస్థ రాజకీయాలు, ఉచ్చులో ఓటర్లు పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా తెలుగువీర లేవరా దీక్షబూని సాగరా అనే దేశభక్తి గేయాన్ని ఆలపించారు.ఈ సమావేశంలో బాపట్ల ప్రజా సంఘాల ఐక్య వేదిక కార్యదర్శి ఫోరం ఫర్ బెటర్ బాపట్ల డాక్టర్. పి.సి.సాయి బాబు, బండికళ్ళ, బాబురావు, ఆట్ల బాలాజీ రెడ్డి, డివి రమణయ్య,కే. శివశంకర్, సుగంధరావ్ శిలం మల్లికార్జున రెడ్డి, నిర్మలమ్మ, మహాలక్ష్మి, ఏ. కళ్యాణి, దాసరి లక్ష్మి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయికి ఉపయోగించే 500 లీటర్ల బెల్లపు ఊట స్వాధీనం



నిజాంపట్నం మేజర్‌న్యూస్: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సెబ్ సిఐ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని విస్తృతంగా దాడులు నిర్వహించగా అదవల గ్రామంలో పడమర దిక్కున ఉన్న మడ అడవుల ప్రాంతంలో సుమారు 500 లీటర్ల నాటు సారాకు ఉపయోగించే బెల్లపు ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు సీఐ బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నాటు సారా తయారు చేసిన అమ్మకాలు కొనసాగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సై ఏ శేషమ్మ మరియు సిబ్బంది సుందరయ్య, శివప్రసాద్ ,శివ కృష్ణ ,గోపికృష్ణ, పాల్గొన్నారు. అయితే మండలంలోని ప్రజలు మాత్రం కొన్ని గ్రామాలలో నాటు సారా అమ్మకాలు కొనసాగిస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు గుప్పిస్తున్నారు.

## మొక్కుబడిగా పారిశుద్ధ్య నివారణ పనులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో పలు వీధులలో బుధవారం అధికారులు నామమాత్రంగా పారిశుద్ధ్య నివారణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పలుకాలనీలలో మురుగునీరు నిల్వలు శుభ్రం చేయడం రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు చెత్తాచెదారం తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టి అనంతరం బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈసందర్భంగా మండల పరిషత్ ఇఓపీఆర్డీ సుందర రామయ్య, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రతకు సహకరించాలని ఇంటి పరిసరాలు రహదారులు శుభ్రంగా ఉంచుకోవాల ని స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి బాధ్యత అని ప్రజలకు సూచించారు.

## హరిప్రసాద్‌నగర్‌లో 7 గడ్డివాములు దగ్ధం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని హరిప్రసాద్‌నగర్ పోలేరమ్మ గుడి ఎదురు వీధిలో 7 గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపుచేశారు. స్థానికులు అందించిన వివరాలమేరకు పోలేరమ్మ గుడి వీధిలో మొదటి లైనులో ఖాళీ స్థలంలో ఉన్న గడ్డివాముల నుంచి మంటలు ఎగసిపడటంతో స్థానికులు పరుగులు తీశారు. దీంతో చుట్టుపక్కల వారందరు అక్కడి చేరుకునేలోపై గడ్డివాముల నుంచి పొగ తీవ్రంగా కమ్మేసింది. దీంతో మంటలు, పొగ ప్రభావానికి ప్రజలు ఆందోళన చెందారు. ఎగసిపడుతున్న మంటలను స్థానికులు అదుపుచేయాలని చూసినప్పటికి ఫలితం లేదు. దీంతో పక్కనే వరుసగా ఉన్న ఏడు గడ్డివాములకు ఈ మంటలు వ్యాపించాయి. రెండు ఫైర్ ఇంజన్ అక్కడి చేరుకొన్నాయి. క్రేన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. సుమారు రూ.10లక్షలు నష్టం వాటిల్లిందని బాధితులు చెబుతున్నారు. రెండు రోజుల వ్యవధిలో పక్కనే జవహార్‌నగర్‌లో గడ్డివాము తగలపడటం, తర్వాత ఇలా జరగడం చూస్తుంటే ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తగల బెట్టి ఉంటారా లేదా నిజంగానే ప్రమాదవశాత్తు జరిగి ఉంటుందా అనే తెలియడం లేదని ప్రజలంటున్నారు.

## ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి: ఎన్నికల రిటర్నింగ్ అధికారి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థి ఎన్నికల నిభందనలు తప్పని సరిగా పాటించాలని కనిగిరి ఆర్డీఓ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనే వాహనాలకు ,సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగులకు ,85 సంవత్సరాలు పైబడిన వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారం నిర్వహించే టప్పుడు ఏ గ్రామంలో నిర్వహించేది ముందుగా తెలియజేయాలని తెలిపారు. ప్రతి అభ్యర్థి ప్రచారం, ఖర్చుల వివరాలు పకడ్భందిగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.



ఎన్నికల నియమాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, బిజేపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, సిపియం నాయకులు పిసి కేశవరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఎన్‌డిఎ కూటమి గెలుపుకు కృషి చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో సమన్వయంతో సమిష్టిగా కలసి పనిచేసి టీడీపీ జనసేన బిజెపి నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించడానికి ప్రతిఒక్కరు కష్టపడి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డిని భారీమెజారిటీతో గెలిపిద్దామని పలువురు నాయకులు అన్నారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసక ఆరాచక అవినీతి అక్రమాలు మాఫియాల వైసిపి ప్రభుత్వాన్ని తగినబుద్ధి చెప్పేవిధంగా రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ,చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రామరాజ్యం అధికారం చేపట్టేవిధంగా ప్రతిఒక్కరు సైనికునివలే పోరాడాలని వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషిచేయాలని కనిగిరి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ముక్కు



ఉగ్రనరసింహారెడ్డిని గెలిపించాలని వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి,మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకట సత్యం, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాల కొండయ్య, బొబ్బూరి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ పి.నరసయ్య, వి.సుబ్బారాయుడు, తోట చిన్నా, పోకల మాల్యాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ ఖాజా, చెరుకుపల్లె వెంకటరెడ్డి, పొర్ల రాంబాబు, పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల డివిజన్ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కనిగిరి డివిజన్ సర్వసభ్య సమావేశం బుధవారం భైరవకోనలో జరిగినది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న డిస్కం అధ్యక్ష కార్యదర్శులు యూనియన్ నాయకులు రాచగర్ల సంజీవరావు, నందిగామశర్మ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 1104 నిరంతరం ముందుండి పోరాటం చేస్తున్నట్లు అదేవిధంగా యూనియన్ కార్మికులు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేసి సంఘానికి మంచిగుర్తింపు తీసుకురావాలని ఉద్యోగులకు సంబంధించి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చినట్లు అంతేకాకుండా గ్రేడ్2 జూనియర్ లైనుమెన్లు,డీఏ విడుదల చేస్తారని తెలిపారు. అనంతరం డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా షేక్ నాయబ్ రసూల్,



కార్యదర్శిగా సిహెచ్ హరికృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా యల్.యస్ అనిల్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా యస్.కృష్ణ, కోశాధికారిగా రమేష్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత: ఏడిఇ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నేడు గురువారం మండలంలో మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వినియోగదారులు గమనించాలని పామూరు ఏడిఇ తోట శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా ఏడిఇ మాట్లాడుతూ పామూరు, సి.ఎస్.పురం, వెలిగండ్ల మండలాల్లోని సాధారణ విద్యుత్ మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆయా మండలాల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏడిఇ శ్రీకాంత్ ఒక ప్రకటనలో ప్రజలకు తెలియజేశారు.

## విద్యార్థులకు గొడుగులు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఎండలు తీవ్రత దృష్ట్యా చింతలపాలెం ఎస్సీ కాలనీ అంగ న్వాడీ కేంద్రంలోని 30 మంది విద్యా ర్థులకు కనిగిరి మానవతా శాఖ ఆధ్వ ర్యంలో బుధవారం గొడుగులు పంపిణీ చేశారు. దాత గ్రంధి శ్రీకాంత్, లక్ష్మీ ప్రతిమల కుమారుడు సాయి నికేతన్ పేరు మీద విద్యార్థులకు గొడుగులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివా సులు, వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి అరు ణోధర్, కార్యదర్శి మారెళ్ళ ఉమాకాంత్, కోశాధికారి వాకిచర్ల వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమతి పాల్గొన్నారు.

## భైరవకోనలో ప్రముఖులు, భక్తులు పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో బుధవారం పలువురు ఉద్యోగులు భక్తులు పర్యాటకులు పూజలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వర స్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగా లను దర్శించి పూజలు చేసి తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధు రమణారెడ్డి ఇఓ నర్రానారాయణరెడ్డి సూచనల మేరకు ఎపిఇఇయు 1104 విజయవాడ డిస్కం నాయకులు యన్. శర్మ,ఆర్.సంజీవరావులను అర్చకులు దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో పలు వురు ఉద్యోగులు భక్తులు, పర్యాట కులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**- పరిచయ వేడుకలో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, అన్నా రాంబాబు, ఏపీఐఐసీ చైర్మన్ జంకే**

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నను మరలా ముఖ్య మంత్రి చేసుకుందామని మార్కాపురం వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని



సెవెన్ హిల్స్ కల్యాణ మండపంలో మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏపీఐఐసి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే జంకే వెంకట రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డిని భారీ గజ మాలతో ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు వైసీపీ నాయకులకు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డిని పరిచయం చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని గెలిపించి రాబోయే రోజుల్లో మార్కాపురం నియోజకవర్గమును అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. వైసీపీ నాయకులు,



కార్యకర్తలు, వైసీపీ శ్రేణులందరూ కలిసి కట్టుగా పనిచేసి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టినటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలు మరలా ప్రతి ఒక్కరికి అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు.



అలాగే వెలుగొండ ప్రాజెక్టుకు నీళ్లు వచ్చేంతవరకు ఈ ప్రాంత ప్రజల దాహార్తికి అవసరమైన నీటిని ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు,రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, సచివాలయ కన్వీనర్‌లు, సోషల్ మీడియా సభ్యులు, గృహ సారధులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె.పి.కొండారెడ్డిని పరామర్శించిన చెవిరెడ్డి, అన్నా రాంబాబు, జంకె

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపి.నాగార్జున రెడ్డి తండ్రి కేపి.కొండారెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఎర్రగొండపాలెం ఇంచార్చ్ తాడిపత్రి



చంద్రశేఖర్, రాష్ట్ర ఏపి ఐసిసి అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి పరామర్శించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు, వెన్న హనుమా రెడ్డి, కౌన్సిలర్లు, వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో కందుల విఘ్నేష్**





పొదిలి రూరల్, మేజర్ న్యూస్: టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. బుధవారం 5,6 వార్డులో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. తొలుత కందుల విగ్నేష్ రెడ్డికి పలువురు టిడిపి నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు, మండల ఎస్సీ సెల్ నాయకులు ముక్కర కిరణ్, గన్మెన్ నజీర్,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా , డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్, ఎలక్షన్ అధికారి ప్రకాశం జిల్లా, ప్రాజెక్టు డైరెక్టర్ ఒంగోలు వారి ఆదేశాల మేరకు స్థానిక గిద్దలూరు నగర పంచాయతీ మెప్మా కార్యాలయం నందు మెప్మా సిటీ మిషన్ మేనేజర్ అందుగుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదరు



కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ మెప్మా పరిధిలో ఉన్నటువంటి స్వయం సహాయ సంఘ సభ్యులు అందరూ వాళ్ళ కుటుంబ సభ్యులు విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని పోలింగ్ పర్సంటేజ్ పెంచాలని తెలియజేసి యున్నారు. ఓటర్ సంబంధించినటువంటి ప్రతిజ్ఞ ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్లచే చేయించారు. పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంనకు గిద్దలూరు పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెల్లం రమాదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎస్.మైమున్నీసా, డేటా ఎంట్రీ ఆపరేటర్ సిహెచ్ వేణుగోపాలరావు, 35 మంది ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్‌లు, టిఎల్ఎఫ్ ఆర్‌పి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోరంట్ల

తాళ్లూరు, మేజర్‌న్యూస్: పాలెపోగు వారి వివాహ ఆహ్వానం మేరకు దరిశి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ మండలంలోని రమణాలవారిపాలెంలోని వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన



వధూవరులు రోశయ్య, కమలరత్నంలను ఆశీర్వదించారు. తదనంతరం వయసు రిత్యా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకులు కైపు వెంకటేశ్వర్లు (పిచ్చిరెడ్డి) గురించి తెలుసుకొని వెంటనే వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రమణాలవారిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గోరంట్ల అభిమానులు పాల్గొన్నారు.

## మాచవరంలో తెదేపా లోకి భారీ చేరికలు

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు మండలం మాచవరం గ్రామం నుంచి బుధవారం పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకోగా. నాగేశ్వరరావు వారందరికీ పార్టీలోకి ఆత్మీయ స్వాగతం పలికారు.



చదలవాడ నరేష్, సేలం విశ్వేశ్వరరావు, తేలప్రోలు శ్రీకాంత్, జింకా శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాచవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎక్కువగా మద్దతు కూడగట్టేలా



కష్టపడాలని, మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సాదినేని మాల్యాద్రి, చదలవాడ వెంకటేశ్వర్లు, దండే తిరుమల నాయుడు, బ్రహ్మయ్య, కోటి, బోలిగర్ల సురేష్, తేలప్రోలు ఎలమంద, గ్రామ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి టిడిపి, జనసేన, బిజెపి పొత్తులు:అనగాని

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కొరకే టిడిపి జనసేన బిజెపి కలిసి పనిచేస్తున్నాయని తద్వారా అవినీతి జగన్ పాలన పై ప్రజా సైనికులు యుద్ధం చేసేలా ప్రజాగళం సభ విజయవంత మైందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం సభకు వచ్చిన జన సందోహాన్ని చూస్తే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని అన్నారు. అరాచక జగన్మోహన్ రెడ్డి పాలనపై యుద్ధం చేయడానికి వచ్చిన అఖండ సైనికుల వలె ప్రజలు తరలివచ్చారని తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలు ఎంత విసుగు చెందారో, ఎంత అణిచివేతకు గురయ్యారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందనడానికి ప్రజాగళం సభకు పోటెత్తిన ప్రజలే నిదర్శనం అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన అనేక మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడంతో సభ విజయవంత మైందన్నారు. రాజధాని రైతుల కంటతడి, ఇసుక దొరకక కార్మికులు ఎదుర్కొన్న ఆకలి కష్టాలు, ఆక్రందనలు, జగన్ పాలనలో అక్రమ కేసులు, బడుగు బలహీన వర్గాల హత్యలు, ఆవేదనలు, మద్యం తాగి కిడ్నీలు లివర్లు పాడై ప్రాణాలు కోల్పోయిన అనేకమంది బాధిత కుటుంబాల కష్టాలు, జగన్ మాఫియా చేతిలో బలైన ప్రజల కన్నీటి గాదలు వినిపించడానికి ప్రజాగళానికి పెద్ద సంఖ్యలో ప్రజలు పోటెత్తారని వివరించారు.



పోలీసుల వైఫల్యంతో జాతీయ రహదారిపై ఇరువైపులా 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ ఇబ్బందులు గురయ్యారని, అనేక మంది కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ సభా వేదికకు వచ్చారని వివరించారు. 15 సంవత్సరాల తర్వాత లారీలపై, ట్రాక్టర్ల పై ప్రజలు సభలకు రావడం చూశాన న్నారు. సిద్ధం సభల పేరుతో అధికార పార్టీ ప్రజలను బెదిరించి వాలంటీర్ల సహకారంతో సంక్షేమ పథకాలు ఆపేస్తామని, పింఛన్లు నిలిపేస్తామని, నివేసిన స్థలాలు పొందిన లబ్ధిదారుల పట్టాలను రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడి జనాన్ని తరలించారని విమర్శించారు. యువ గళం, ప్రజాగణం సభలకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు పొత్తులు పెట్టుకున్నాయని వివరించారు. 30 సంవత్సరాల పాటు రాజకీయాలకు దూరంగా ఉండి, తర్వాత గెలిచిన నాయకుడు పొత్తులపై మాట్లాడటం సిగ్గుచేటని అంబటి రాంబాబు పై చురకలంటించారు. కుటుంబాలలో చిన్న చిన్న విభేదాలు వస్తే పరిష్కరించుకుంటామని, ఆనాడు సిద్ధాంతపరంగా చిన్నచిన్న అభిప్రాయ బేధాలు రావడంతో విడిపోయామని నేడు రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అవినీతి పాలనను అంతమొందించేందుకు మూడు పార్టీలు ఒకే అజెండాతో రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసామన్నారు. 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెట్టినప్పుడు జగన్మోహన్ రెడ్డిని ఆయన తల్లిని దూషించిన వారికి, నేడు మంత్రివర్గంలో పదవులు ఇచ్చి పార్టీలో చేర్చుకోలేదా అని విమర్శించారు. అభివృద్ధిలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనుకబడిందని రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టేందుకు పొత్తులు పెట్టుకున్నామన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని దోచేశారని విమర్శించారు. స్వార్థ రాజకీయాలతో ప్రజలను తప్పుదారి పట్టించాలని చూడటం అవివేకం అన్నారు. వాలంటరీలు ప్రజాహితం కోసం పని చేయాలి కానీ పార్టీల కోసం కాదని చెప్పారు. పోలీసులు చట్టపరంగా నిర్వహించాల్సిన విధులను పార్టీలు కతీతంగా నిర్వహించాల న్నారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పనిచేయాలన్నారు. ప్రజాహితం కోసం పాటుపడుతున్న చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి అభ్యర్థులను గెలిపించి, సైకో పాలనను తుడు ముట్టించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడపాటి శ్రీనివాసరావు, పంతాన్ని మురళీధర్ రావు, వెనిగల్ల సుబ్రమణ్యం, టిడిపి రైతు నాయకులు మేక శివరామకృష్ణ, ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

# 'సువిధ పోర్టల్'ను వినియోగించాలి

**- ఒంగోలు ఆర్డీవో జీవి సుబ్బారెడ్డి -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'సువిధ పోర్టల్' వినియోగించాలని ఒంగోలు ఆర్డీవో జీవి సుబ్బారెడ్డి సూచించారు. బుధవారం ఒంగోలులోని ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్‌కు నిలబడే రాజకీయ పార్టీల వారు సువిధ పోర్టల్ వినియోగించుకొని, తమ పార్టీకి కావలసిన ప్రచార సంబంధమైన ర్యాలీలు, సభలు, వెహికల్, మైకులు, లౌడ్ స్పీకర్లు, బెలూన్లు, పంప్లేట్లు, రోడ్డు షోలు వాటి కోసం సువిధ పోర్టల్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతుల కోసం సువిధ పోర్టల్ ద్వారా 48 గంటలకు ముందే అనుమతులు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో 16 తేదిన కోడ్ వచ్చిన దగ్గర నుండి నగరంలోని ఫ్లెక్సీలు తొలిగించామని అలానే విగ్రహాలకు ముసుగులు వేశామని, క్రిందిస్థాయి సిబ్బందికి ఎన్నికలకు సంబంధించిన ట్రైనింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఉవిధ పోర్టల్ ద్వారా కంప్లైంట్ వెంటనే సంబంధించిన అధికారులు ఇచ్చిన కంప్లైంట్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, తాగునిరు, షా మియానాలు, వెబ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఓటరు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛాగా ఓటు వేసుకునేలా ఏర్పాట్లు జరుతున్నాయని, కనుక రాజకీయ పార్టీల వారు అధికారులకు సహాయ సహకారాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో చిన్ని కృష్ణ, ఈడిఎం శ్రీకాంత్, డిటి కట్టా శ్రీదేవి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ రసూల్, టీడీపీ అనిల్, బీజేపీ గుర్రం సత్యం, బసినేపల్లి రాజశేఖర్, సిపిఐ.చౌదరి అధికారులు పాల్గొన్నారు.

## బేతపూడి గ్రామం వైసీపీ నాయకులు తెదేపాలోకి



బాపట్ల, మేజర్‌న్యూస్: బేతపూడి గ్రామం,రెడ్డి సామజిక వర్గానికి చెందిన 20మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశంపార్టీ బాపట్ల మండల మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. కోటగాంధీరెడ్డి, నాయుడు సాహెబ్ రెడ్డి,నాయుడు అర్జున్ రెడ్డి, కుంచాల సుబ్బారెడ్డి, నాయుడు పానకాల రెడ్డి, భోగి రెడ్డి తిరుపతి రెడ్డి, నాయుడు శ్రీనివాస్ రెడ్డి, కోటా సురేష్, ఆసోది పోతురాజు రెడ్డి, దొంతిన చిన్న పోతు రెడ్డి, కోట బుడే సాహెబ్ రెడ్డి, దొంతిన యుగంధర్ రెడ్డి (నాని), కోటా రాంబాబు రెడ్డి, కోటా రవీందర్ రెడ్డి, దొంతిన రాజేందర్ రెడ్డి, కోట ఈదుల్ రెడ్డి, కోట రత్నారెడ్డి, కోట లక్ష్మరెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, కోటా శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కాముల సాంబశివరావు, ప్రధానకార్యదర్శి గుడిపల్లి సాంబయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు నాయుడు శ్రీనివాస్ రెడ్డి, కోట సాయిబురెడ్డి, కోట పుల్లా రెడ్డి, నాయుడు కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'దళితులకు అగ్రతాంబూలం చంద్రబాబుతోనే సాధ్యం'



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల దళిత బహుజన ఉద్యమ నేత శిలం రోజన్ బాబు, వారి అనుచరులు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో గొలపల శ్రీను,మండపాటి ఆంథ్రయ్య, ముప్పిరి రాజశేఖర్ బాబు, దాసరి యోహను, పసుమర్తి యలమంద,సలగల సురేష్ పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపాలి

**ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోండి**

**పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి**

**సెబ్ అధికారులకు ఆదేశం**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో జిల్లాలో అక్రమ మద్యం, నాటుసారా, గంజాయి వంటి మాదకద్రవ్యాల రవాణా, విక్రయంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి సెబ్ అధికారులను ఆదేశించారు. ఎలక్షన్ కోడ్‌ను అనుసరించి నిర్వర్తించాల్సిన ఎన్ఫోర్స్మెంట్ కార్యాచరణపై దిశానిర్దేశం చేసేందుకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో ప్రకాశం జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎంసీసీ పట్ల పూర్తి అవగాహన కల్గి ఉండాలని, ఎన్నికల నియమావళికి కట్టుబడి విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని సెబ్ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు సమీక్షించి ఆయా కేసుల దర్యాప్తులో పురోగతి, ముద్దాయిల అరెస్ట్‌లపై ఆరా తీసి వారికి పలు సూచనలు తెలియజేశారు. దర్యాప్తు అధికారులు పెండింగ్ కేసులను త్వరితగతిన చేదించాలని, చార్జిషీట్ దాఖలు చేయాలని, కోర్టు విచారణలో ఉన్న కేసుల పురోగతిని నిశితంగా పర్యవేక్షిస్తూ నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. అక్రమ మద్యం రవాణా, నాటు సారా తయారీ, మాదక ద్రవ్యాల విక్రయంకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా సమాచార, నిఘా వ్యవస్థలను పటిష్టపరుచుకోవాలని, అక్రమ మద్యం, బెల్ట్ షాప్స్, నాటుసారా కేసుల్లోని పాత నేరస్థులను బైండోవర్ చేయించాలన్నారు. జిల్లాలో నాటు సారా, గంజాయి, అక్రమ మద్యం నిల్వలను గుర్తించి ఆకస్మికంగా దాడులు జరిపి సీజ్ చేయాలని, ఇతర రాష్ట్రాల నుండి ఎన్‌డిపిఎల్, డిపిఎల్ లిక్కర్ జిల్లాలోకి అక్రమంగా ప్రవేశించకుండా సరిహద్దు స్టేషన్లలో గట్టి నిఘా పెంచాలని, చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ అక్రమ మద్యం రవాణాకు చెక్ పెట్టాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ విస్తృతంగా పెంచి, ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. అలాగే మద్యం స్టాక్ పాయింట్లు, బార్, రెస్టారెంట్లను తరచూ తనిఖీ చేసి ఏమైనా అవకతవకలను గుర్తించిన ఎడల ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా చూడాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభ పెట్టె నగదు, బంగారం, వెండి, అక్రమ మద్యం ఇతర వస్తువులను తనిఖీల్లో పట్టుకొని ఫ్లైయింగ్ సర్వైలెన్స్ టీంకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఒంగోలు సెబ్ ఈఎస్ రవి కుమార్, సిఐ వంశీధర్, సెబ్ సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అందరికి అండగా నాగేశ్వరావు ఉంటారు : ఇంటూరి సౌజన్య

కందుకూరు, మేజర్ న్యూస్ : కందుకూరు పట్టణము 21 వ వార్డు పడమటి నాయి బ్రాహ్మణ పాలెం ప్రాంతాలలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలన ఇంత దుర్మార్గంగా, ఉంటుందనుకోలేదమ్మా ధరలు, చార్జీలు ఈ రకంగా పెంచడం ఏంటి, మా పిల్లలు చదువుకొని కూడా ఉద్యోగాలు లేక ఇంటి దగ్గర ఖాళీగా ఉంటున్నారు వార్డు మహిళలు వాపోయారు. ముఖ్యంగా వైసీపీ నేతలు కక్షగట్టి పింఛన్లు తీసివేశారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చెబుతున్న సంక్షేమ పథకాల్లో సగం కూడా అందడం లేదని సౌజన్య కు చెప్పుకొని బాధపడ్డారు. రాబోయే ప్రభుత్వంలో ఇంటూరి నాగేశ్వరరావు ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తారని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాల్సిన అవసరం ఉందని సౌజన్య పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పాకల మల్లికార్జున, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మిరాజ్యం, వార్డు మహిళలు నాదెండ్ల సబ్బులు, నాదెండ్ల లక్ష్మీరాజ్యం, పాకల రమాదేవి భాగ్యలక్ష్మి మరియు పట్టణ మహిళా నాయకులు వార్డు నాయకులు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, సంగా పాండురంగారావు, స్వర్ణ సుబ్బారావు స్వర్ణ నాగరాజు స్వర్ణ తిరుమలరావు, నాదెండ్ల శ్రీనివాసులు, నాదెండ్ల కోటేశ్వరరావు, పేర్లమిట్ట శ్రీనివాసులు, నాదెండ్ల మధు, పఠకమూరి వరప్రసాదరావు, సుబ్బారావు అద్దంకి, దాసరి సుబ్బరాయుడు, మహేష్ ముక్కాలా, దండు నాగేశ్వరరావు, గుమ్మ శివ, పాలెపు వెంకటేశ్వర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యాలయం ప్రారంభం



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మార్టూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రకాశం జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ చుండి సుజ్ఞానమ్మ బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్యులు యడం బాలాజీ తమ్ముడు యడం దీపక్, ఎంపీపీ బుక్య శాంతి బాయ్, గ్రామ సర్పంచ్ భూక్య సుమితాబాయ్, మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి, మండల జెసిఎస్ కన్వీనర్ యువ నాయకులు గర్నెపూడి రవి చందు(సన్ని), గ్రామ ఉప సర్పంచ్ కాకోలు రామారావు, షేక్ రషీద్, కారుఛోల సులేమాన్ బొప్పూడి వేణు, రాజా నాయక్, బాబుల్ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు మైలా చిన్న నాగేశ్వర రావు, అట్లూరి సుకుందరావు, గడ్డం మస్తాన్వలి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వైసీపీని ఆదరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులోని కాశినాయన గుడి బజారులో బుధవారం వైసీపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని అన్నారు. కనిగిరి వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు.రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి తమ్మినేని సుజాత,జడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సరితా రెడ్డి, కౌన్సిలర్లు పులివిజయలక్ష్మి, శ్రీరామ్ సతీష్, దేవరాజ్, దేవకి సత్యవతి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, గూడూరు అబ్రహం లింకన్, వైసీపి నాయకులు దాసరి మురళి, పెన్నా ఏడుకొండలు, నాయబ్ రసూల్, బొట్టు శ్రీనివాసులు, ఎస్.మోహన్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తక్కెళ్ల పాడు గ్రామంలో బుధవారం బాబు షుర్యుటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గంగవరంలో టీడీపి పార్టీ కార్యాలయంలను సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బి.యన్. విజయ్ కుమార్ చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజేపి ఉమ్మడి అభ్యర్థి బిఎన్ విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి అడక స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, నల్లమోతు శ్రీను, సంతనూతలపాడు జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు, మండల అధ్యక్షులు ముద్రగడ ఫణీంద్ర, నగర సంయుక్త కార్యదర్శి ఇంకొల్లు శ్రీమన్నారాయణ, ఉమ్మడి కార్యక్రమాల కోఆర్డినేటర్ మోహన్ కృష్ణ, శ్యామిశెట్టి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయకుమార్‌కు మంగళ హారతులతో స్వాగతం పలికి కార్యక్రమంను విజయవంతం చేశారు.

# వైసీపీ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి: తమ్మనేని



కనిగిరి, మేజర్‌న్యూస్ : వైసీపి అవినీతి పాలనకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 15వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై టీడీపి శ్రేణులు ఇంటి ంటా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ టీడిపి అధికారంలోకి వస్తే నిరోద్యుగులకు నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20 వేలు సాయం, ప్రతి స్త్రీకి నెలకు 1500, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, స్కూల్ వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేలు, ప్రతి ఇంటికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతు ందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపి పట్టణ యువత అధ్యక్షు లు షేక్ ఫిరోజ్, వివిఆర్ మనోహరరావు, తిరుపాలు, బుల్లా బాలబాబు, గోనా సదానందం, కోటా సురేష్, జాన్సన్, రిజ్వాన్, జక్రయ్య, చిన రామిరెడ్డి, కరణం అరుణ, వాజిదా తులసి, దొరసాని, పార్వతి,నారా యణమ్మ పాల్గొన్నారు.

## రథం వెళ్లే మార్గాన్ని పరిశీలించిన అధికారులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ నేపథ్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహిం చారు. బుధవారం సాయంత్రం తహసిల్దార్ ఐ.ముని లక్ష్మి,ఎంపీడీవో జె బి వి మల్లికార్జునరావు,భట్టిప్రోలు ఎస్సై కాసుల శ్రీనివాసరావు తదితరులు రథాన్ని పరిశీలిం చారు.అనంతరం రథం వెళ్లే మార్గాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తహసిల్దారు మునిలక్ష్మి మాట్లాడుతూ పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను చేయాలన్నారు. విద్యుత్,టెలిఫోన్ శాఖల అధికారులు సకాలంలో రోడ్డుకి అడ్డంగా ఉన్న వైర్లను రథోత్సవం నాటికి తొలగించాలని తెలిపారు.రథం తిరిగి దేవాలయానికి చేరగానే విద్యుత్ సరఫరాను పున రుద్దరించాలని తెలిపారు.వేల సంఖ్యలో భక్తులు విచ్చేసె రథోత్సవం నాడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఎస్ ఐ శ్రీనివాసరావుకు సూచించారు. దేవాలయం వద్ద స్వామివారి కళ్యాణం,సమారాధన జరిగే రోజుల్లో పంచాయతీ సిబ్బంది ఏమరపాటు లేకుండా చర్యలు గైకొనాలన్నారు.ఈ సందర్భంగా గుడి నుంచి అద్దేపల్లి అమ్మవారి చెట్టు వరకు రథం వెళ్లే మార్గాన్ని అధికారులతో కలిసి పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న గుంతలను పూడ్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి దీవి వెంకటప్లాచార్యు లు,అద్దేపల్లి భట్టిప్రోలు పద్మశాలీయ బౌద్ధమ సంఘం అధ్యక్షులు కౌతరపు పిచ్చియ్య శాస్త్రి,ఆర్ఐ శివరామ కృష్ణ,వీఆర్వో ప్రసాద్ హెడ్ కానిస్టే బుల్ సైకం నాగరాజు,అనిల్,దేవాలయ వంశ పారపర్య ధర్మకర్తలు కొడాలి లక్ష్మీ కాంతారావు,కొడాలి శంకర్రావు,కొడాలి రామశాస్త్రి,కొడాలి పానకాలరావు,రామనాథం రామకృష్ణ, వంగర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపక్ జన్మదిన వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త య డం బాలాజీ తమ్ముడు యడం దీపక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల నూతన కార్యా లయంలో నేతలు కేక్ కట్ చేసి దీపక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, మార్టూరు మండల అధ్యక్షుడు బాబు నాయక్, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కలేశ వలి, మార్టూరు మండల జేసియేస్ కన్వీ నర్ సన్నీ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలీ, మార్టూరు గ్రామ సర్పంచ్ రాజా నాయక్, మార్టూరు గ్రామ ఉప సర్పంచ్ రామారావ్, మార్టూరు మండల ఎస్సీ సెల్ కన్వనర్ అట్లూరి సుఖేందర్ రావు, మైలా చిన్న నాగేశ్వరావు, మార్టూరు మండల సీనియర్ నాయకులు షేక్ సులేమాన్, రషీద్, జై పాల్, గాంధీ, కాండ మస్తాన్, సుబ్బయ్య, బండి బాబు, వలి, జానీ బాషా, డాన్ మస్తాన్, చాన్ బాషా, సకల ఆంజ నేయులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హనిమిరెడ్డి విస్తృత పర్యటన



అద్దంకి,మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అద్దంకి పట్టణంలో బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని నామ్ రహదారి వెంబడి దుకాణదారులను మరియు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కూరగాయల దుకాణదారుల తోను మాట్లాడారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్ రావు ను కలిశారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతు న్నారని ఆధారులలో బస్సు సౌకర్యం కల్పించి సమస్య పరిష్కరించాలని డిపో మేనేజర్ దృష్టికి తీసు కువెళ్లారు. అనంతరం ప్రధాన రహదారులలో పర్యటిస్తూ ప్రజా సమస్యల వింటూ ముందుకు సాగారు. ఈ సందర్భ ంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తనను నేరుగా కలిసి చెప్పుకోవచ్చు అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్య ర్థిగా నిలబడుతున్న తనను గెలిపించినట్లయితే రానున్న రోజుల్లో అద్దంకి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి



బాపట్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇప్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇతర సమస్యలను పరిష్కారము చేయాలని కోరుతూ ఫోరం ఫర్ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ & మినీ వర్కర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రాణి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ వేమేశ్వరి జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా కి కార్యవర్గ సభ్యులతో కలిసి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐ.సి.డి.యస్. ఏర్పడి 48 సం?రాలు అయినప్పటికి అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తించటం లేదు.మారుమూల గ్రామాల్లో,గిరిజన ప్రాంతాలలో గర్భిణి,బాలింతలు, పసిపిల్లలకు సేవలందిస్తున్న అంగన్వాడీలు ప్రభుత్వం నుంచి వచ్చే ఏవిధమైన కనీస సౌకర్యాలు లేకుండానే గౌరవవేతనంతో పని చేస్తున్నారు.ఇటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయి అంగన్వాడీ సేవలు నిరంతరం జరిగే ప్రక్రియ కనీసం ఉద్యోగ భద్రత లేదు 40 సం?రాలు దాటిన అంగన్వాడీలు అనారోగ్య సమస్యలకు గురౌతున్నారు. వీరికి ఏవిధమైన వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యలు లేవు. ఆనారోగ్యంతో ఉన్నప్పటికి అధికారులు సెలవులు మంజూరు చేయకపోవటం వలన వేతనాలు లేని సెలవులు పెడితే కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనలేక అంగన్వాడీలు కేంద్రాలు నడుపుతున్నారు.స్త్రీ శిశు సంక్షేమశాఖలో పని చేస్తున్న అంగన్వాడీలకు ఆరోగ్య నిమిత్తం వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యలు కల్పించాలని కోరుతున్నాము. సమ్మె కాలంలో చనిపొయిన అంగన్వాడీ కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలకు మాదిరిగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు వర్తింప చేయాలన్నారు. వారు తెలిపిన డిమాండ్స్ ఈ విధంగా ఉన్నాయి.అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.అంగన్వాడీ టీచర్లను మూడో తరగతి ఉద్యోగులుగా, హెల్పర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి.పార్లమెంట్ చట్టం చేయబడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సంస్థలు అమలు చేస్తున్న చైల్డ్ కేర్ లీవ్ను అంగన్వాడీ మహిళలకు అమలుచే యాలి. ఆనారోగ్య పరిస్థితిలో వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి.క్యాన్స్ వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడిన అంగన్వాడీలకు ప్రభుత్వమే వైద్యం చేయించాలి. గ్రూఫ్ ఇన్సూరెన్స్ పాలసీ అంగన్వాడీలకు అమలు చేయాలి.పెన్షన్తో కూడిన రిటైర్మెంట్ బెన్ఫిట్ కల్పించాలి. తెలంగాణ మాదిరి టీచర్స్ గా గుర్తింపు ఇవ్వాలి.వేసవి సెలవులు వర్తింపచేయాలి. మినీ వర్కర్లుకు వేసవి సెలవులు ఇవ్వాలి. సమ్మెలో చనిపోయిన అంగన్వాడీ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.గ్రాడ్యూటీ, పెన్షన్, ఫి.ఎఫ్, ఇ.యస్.ఐ అమలు చేయాలి.హెల్పర్లకు పారదర్శకంగా ప్రమోషన్లు ఇవ్వాలి. ప్రభుత్వం హామీ యిచ్చిన విధంగా మినీ వర్క్ లను మెయిన్ వర్కర్స్ గా గుర్తించాలి. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీలకు ప్రభుత్వం ఇస్తున్న రిటైర్డ్ మెంట్ బెన్ఫెట్ అందించాలి. ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ వర్తింపచేయాలి. మెనూ చార్జీలు పెంచాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. అంగన్వాడీ కుటుంబాలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. వితంతు మరియు ఒంటరి మహిళ పెన్షన్ అమలు చేయాలని వినతి పత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ సుజాత, భ్రమరాంబ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేస్తాను ఆశీర్వదించండి

### –వైసీపీ అభ్యర్థి కరణం వెకంటేష్‌బాబు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు పూర్తి కృషి చేస్తాను వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపించండి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మండలంలోని దేవినూతలలోని అంకమ్మ గుడిలో బుధవారం ప్రత్యేక పూజలు చేసి, కరణం వెంకటేష్‌బాబు ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల మన్ననలను పొందు తుందని గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజల పవిత్రమైన ఓటును తనకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంజనం శ్రీనివాసరావు , గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, కోండ్రు బాబ్జి, మల్లి వైష్ణవి, మలెల్ల లలితా రాజశేఖర్, యాతం మేరిబాబు, గోలి గంగాధర్, పులి వెంకటేశ్వర్లు, చీమకుర్తి బాలకృష్ణ, బండారు శివపార్వతి, సల్లూరి అనిల్, కావూరి రమణారెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, బుర్ల సాంబశివరావు, అవ్వారు ముసలయ్య, అవ్వారు రవి, గవిని నరేష్, గవిని వెంకటేశ్వర్లు, గవిని సాంబు, వల్లు రమేష్, వాక శివ, వల్లు శ్రీహరి, వడ్లమూడి సుబ్బారావు, గవిని నారాయణ, గవిని యానాదిరావు, బుర్ల శివ ప్రసాద్, గవిని ఇస్రాయిల్, బొమ్మిడి కిషోర్, తోట శంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కరణం వెంకటేష్ బాబు భూమిపూజ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు చేతుల మీదుగా గోసాల నూతన నిర్మాణ భూమి నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి



దేవస్థానంలో బుధవారం కరణం వెంకటేష్‌బాబు నూతన గోసాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు కరణం వెంకటేష్‌బాబు మరియు నాయకులు, కార్య కర్తలు, ప్రజల పేరిట గోత్ర నామ పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జి, కోఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కట్టుకున్న వాడే భార్యను కడతేర్చాడు

### –పరారీలో నింధితుడు లక్ష్మీనారాయణ

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రేమించి వివాహం చేసుకున్న భార్యనే భర్త హత్య చేసిన సంఘటన బుధవారం స్థానిక రోశయ్యకాలనీలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు రోశయ్యకాలనీకి చెందిన దేవర లక్ష్మీనారాయణ టాటా ఏసీ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. గత కొన్ని సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లాకు చెందిన లక్ష్మి(35) అనే యువతిని ప్రేమించి వివాహం చేసుకుని, వరుణ్ తేజ్(8వ తరగతి), అనే బాలుడ్ని, శరణ్య(5వ తరగతి) అనే బాలికను సంతానంగా పొందారు. ఈ క్రమం లో మంగళవారం రాత్రి అందరూ కలిసి భోజనం చేసిన



అనంతరం భార్యను తీసుకుని భర్త లక్ష్మీనారాయణ పిల్లలిద్దరినీ నిద్రపొమ్మని చెప్పి సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్ళాడు. నిద్రపోయిన పిల్లలద్దరూ ఉదయం లేచి తల్లిదండ్రుల కోసం వెదుకు తుండగా కుమారుడుకి తండ్రి ఎదురురాగా అమ్మ కూడా కనిపించడం లేదని చెప్పాడు. పొలాల్లోకి తీసుకువచ్చానని జీవచ్ఛవంలా పడి ఉన్న తల్లి మృత దేహాన్ని చూపి, తండ్రి లక్ష్మీనారాయణ పరారయ్యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కుమార్తె శరణ్యను తీసుకుని లక్ష్మి మృతదేహం వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరై రోధించారు. కుటుంబ సభ్యుల నుంచి సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, లక్ష్మి మృత దేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించి కేసు నమోదు చేసిన పోలీసులు నింధితుడు కోసం గాలింపు చర్యలు చేపడుతూ లక్ష్మి మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఏరియా హాస్పటల్ కు తరలించి, దర్యాప్తు చేపడుతున్నారు.

# ప్రతి కుటుంబానికి అండగా జగనన్న పాలన

### - 14, 12వ వార్డుల్లో ప్రచారంలో వైసీపీ అభ్యర్థి అన్నా





మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మెహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ పాలన అందించారని మార్కాపురం వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని 14,12 వ వార్డులోని కొండారెడ్డి కాలనీ, నేతాజీ నగర్‌లలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించి రేపు జరగబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మార్కాపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. ముందుగా వైసీపీ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే అన్నాను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ది పొందిన లబ్ధిదారులు అందరూ వైసీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. కుల,మత,వర్గ,వివక్ష తేడా లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగనన్న పాలనలో మంచి జరిగింటేనే ఆశీర్వదించమని కోరుతున్నామన్నారు. నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు , ఏఎంసి డైరెక్టర్‌లు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, సభ్యులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల పార్టీ కన్వీనర్ లు, కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, జేసీస్ ఇంచార్జిలు, సచివాలయ కన్వీనర్‌లు, సోషల్ మీడియా సభ్యులు, గృహ సారధులు, వైసీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొత్తులతో కాదు ప్రజా అభిమానంతో గెలుస్తాం

### - ఏపీఐఐసి చైర్మన్, జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్ని పార్టీలు పొత్తులు పెట్టుకొని వచ్చిన వైఎస్ఆర్సిపిదే విజయం అని ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి అన్నారు. మార్కాపురం మండలంలోని బొడిచర్ల గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాభిమానమే



గెలుస్తుంది కానీ పొత్తులు గెలిచే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు, పవన్‌లకు గెలిచే దమ్ము లేక పొత్తులు పెట్టుకుంటున్నారని విమర్శించారు. మీకు మేలు జరిగితే ఓటు వేయండని అడిగే దమ్మున్న ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేనన్నారు. పేద పిల్లలు సైతం తన పిల్లలతో సమానంగా కార్పోరేట్ విద్య అందించాలని జగన్ కోరుకుంటే చంద్రబాబు పిల్లలను మాత్రం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివించి పేదలకు ఇంగ్లీష్ మీడియం లేకుండా చేస్తున్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకి, పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, సర్పంచ్ మున్నంగి కోటేశ్వరి,ఎంపీటీసీ లక్ష్మి దేవి, కో-ఆప్షన్ మెంబర్ రఫీ, నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, పంబి వెంకటరెడ్డి రమణారెడ్డి, జంకె కృష్ణారెడ్డి, భవనం బ్రదర్స్, జెసిస్ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలి

### - టీడీపీని వీడిన 12 కుటుంబాలు అన్నా రాంబాబు సమక్షంలో చేరిక

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో మార్కాపురం పట్టణంలోని 17వ వార్డులో నివాసం



ఉంటున్న 12 కుటుంబాలకు చెందిన టీడీపీ మద్దతుదారులు షేక్ సలామ్ వైస్సార్సీపీలో చేరారు. బుధవారం మార్కాపురం పట్టణములోని 14వ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొనగా వైస్ చైర్మన్ షైక్.ఇస్మాయిల్, వైసీపీ నాయకులు కరీముల్లా, సయ్యద్ గఫుర్ల ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి అన్నా చేరిన వారికీ పార్టీ కండువాలు వేసి ఎమ్మెల్యే అన్నా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మార్కాపురం నుండి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు ని, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## శాంతియుతంగా మెలగాలి:ఎస్ఐ కోటయ్య

పొదిలి రూరల్ , మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో అందరూ శాంతియుతంగా మెలగాలని ఎలా ఇటువంటి అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడుద్దని ఎస్సై జి కోటయ్య బుధవారం సూచించారు. పొదిలి మండలంలోని తలమల్ల పంచాయతీని సందర్శించి ప్రజలకు



వివిధ సూచనలు చేశారు. ఇరు పార్టీల వారితో మాట్లాడి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎవరు కూడా అల్లర్లకు పాల్పడదని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి చివిరెడ్డిని కలిసిన జడ్పిటిసి అక్కిదాసరి

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: ఒంగోలు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బుధవారం మార్కాపురంలో జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు బుధవారం మర్యాద పూర్వంగా కలిశారు. మండల రాజకీయ పరిస్థితులను ఆయన



దృష్టికి తీసుకెళ్లారు తనవంతుగా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుతో పాటు మీ గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.

## దోపిడి అరాచక పాలనకు అంతం పలుకుదాం

### - కందుల నారాయణ రెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో మార్కాపురం పట్టణంలో మార్కాపురం మండలం, తర్లుపాడు మండలాల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారి స్వగృహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ శంఖారావం బాట్ రిజిస్ట్రే షన్‌లు బూత్ కన్వీనర్‌లు మూడు రోజుల్లో తక్షణమే పూర్తి చేయాలని, బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు తమ పరిధిలోని బూత్‌లలో ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి అరాచకాలు గురించి చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయకపోతే మార్కాపురం ప్రత్యేక జిల్లా రాదని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వైసిపి తాయిలాలకు ఆశపడకండి: కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జవహర్ నగర్‌లోని స్వగృహ వద్ద జరిగింది. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు పూర్తిగా డబ్బుకు, 22 ఏళ్ళ ప్రజాసేవకు జరుగుతున్న సమరని ఈ సమరములో విజయం సాధించాలంటే ప్రతి బూత్ ఇంచార్జ్, బూత్ కమిటీ సభ్యులు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు తమ విలువైన సమయాన్ని పార్టీకి త్యాగం చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ చేసిన అరాచకాలు ప్రజలకు తెలియజేయాలని ఇక నుండి అసలైన సమరం మొదలైందని ఈ సమరంలో అంతిమ విజయం సాధించాలంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సైనికుల వలె పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి శంఖారావం బాట్ రిజిస్ట్రేషన్ మూడు రోజుల్లో బూత్ కన్వీనర్లు తక్షణమే పూర్తి చేయాలని బూత్ కన్వీనర్లకు టార్గెట్ విధించారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవకపోతే మార్కాపురం ప్రత్యేక జిల్లా రాదని వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తికాదు అని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న ముస్లిం సోదరులకు మాజీ



శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. సమావేశంలో ముస్లిం మైనారిటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వైసిపి పార్టీపై 'తిరస్కార పత్రం' విడుదల చేశారు. అనంతరం 7వ వార్డుకు చెందిన షేక్ నాయబ్ తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో వైకాపా ప్రభుత్వం ముందంజ

### - 5వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణ చైతన్య

పొదిలి,మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అమలులో వైకాపా ప్రభుత్వం ముందుంజలో ఉందని ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం స్థానిక 5వ వార్డులో ఎన్నికల ప్రచారం సాగించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకు రావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగ డుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు..





ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహా రావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనా రాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాములవీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , మైనార్టీ నాయకులు రోటి యస్థాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముక్కు శ్రీనివాసరెడ్డి, కలశం అంజిరెడ్డి, బండి అశోక్, సచివాలయం కన్వీనర్ భాను ప్రసాద్, సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నంది పాలెం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి

### - డిఎస్పీ బాలసుందర్ రావు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని మార్కాపురం డి.ఎస్.పి బాల సుందర్ రావు కోరారు. బుధవారం మండల పరిధిలోని పెద్దనాగులవరం గ్రామం నందు కేంద్ర, రాష్ట్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి బాలసుందర్రావు మాట్లాడుతూ ఎన్నికలలో ఎవరికి వారు స్వచ్ఛంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకొనే వాతావరణం కల్పిస్తామన్నారు. గొడవలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరి స్తామన్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. ప్రజల సహకారం ఉంటే ఎన్నికలు సమర్ధవంతంగా జరుగుతాయన్నారు. గ్రామంలో వర్గవిభేదాలు లేకుండా మీకు నచ్చిన వ్యక్తులకు ఓటు వేసుకో వాలన్నారు. పట్టింపులకు వెళ్లకుండా ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## తెలుగుదేశం అభ్యర్థిని గెలిపిద్దాం

### –మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని మనమందరం కలిసి గెలిపిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులను కోరారు. స్థానిక కామధేను కాంప్లెక్సు అధ్యక్షులు తులాబంధుల సురేష్, పెనుగొండ కిషోర్, ఎక్కల శివమోహన్‌రావులను



బుధవారం వారి దుకాణాల వద్ద డాక్టర్ పాలేటి రామారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బీజేపీ, జనసేనతో కలిసి సార్వత్రిక ఎన్నికల బరిలో దిగుతుందని, ఆ పార్టీల గెలుపులో మనం కూడా భాగ స్వాములం అవుధామని డాక్టర్ పాలేటి రామారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తేలప్రోలు వెంకటేశ్వర్లు, పువ్వాడ రామకృష్ణ, శవనం నాగేశ్వర్‌రెడ్డి, కామినేని రామ కృష్ణ, ఆసాది అంజిరెడ్డి, బొమ్మిడి నాగరాజు, కీర్తి కృష్ణ, గవిని మణి, కొమ్మనబోయిన సుబ్బారావు, తడవర్తి చంద్ర తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటనలో తిరువీధుల శ్రీనివాసరావు



చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టిక్కెట్టు పోటీదారుడు అయిన తిరువీధుల శ్రీనివాసరావు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టాడు. చీరాల మరియు వేటపాలెం మండలాలలో తిరువీధుల శ్రీనివాసరావు బుధవారం నాయకు లతో కలిసి పర్యటించాడు. ఈ సందర్భంగా పట్టణంలోని 21వ వార్డులో కాపు సామాజిక వర్గ సోదరులతో, సంపత్‌నగర్‌లోని గౌడ సామాజిక వర్గ ప్రజలతో సమావేశం అయ్యి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం విజయానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చాడు. రాష్ట్ర అభివృద్ధికి సమర్ధవంతమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక్కడేనని, మనమందరం మన పవిత్రమైన ఓటును టిడిపికే వేసి గెలిపిద్దామని కోరాడు. అనంతరం మరో పోటీదారుడు అయిన సజ్జా వెంకటేశ్వర రావును తిరువీధుల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నాడు. ఈ కార్య క్రమంలో అండగుండ నారాయణ, మాగం మురళి, గవిని ఏసు, బొడ్డు ఈశ్వర్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## లిటిల్ హార్ట్స్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

పొదిలి,మేజర్ న్యూస్: లిటిల్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ చైర్ పర్సన్ వరికూటి శిరీష ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిభిరం జరిగింది. విజయవాడ వైద్యశాల డాక్టర్ చందు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచింతగా మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. విజయవాడలోని తమ వైద్యశాలలో ఆపరేషన్లు అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో చేయటం జరుగుతుందని చందు తెలిపారు. కార్యక్రమంలో వరికూటి రమణారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్ సురేష్ బాబు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెలిగండ్ల గ్రామ పంచాయతీలో బుధవారం నుంచి ఉపాధి హామీ పనులు



ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు మాట్లాడుతూ వేసవిలో ఉపాధి హామీ పనులు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనికి వెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చే కూలిని లబ్ధి పొందాలని వారన్నారు. శేషయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలు తమకు ఇచ్చిన పని కొలతల ప్రకారం పనులను చేయాలని వారన్నారు. పనులకు రాని వారి మాస్టర్లో హాజరు వేయరాదని అన్నారు.

## శరవేగంతో రైల్వే ట్రాక్ పనులు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో రైల్వే ట్రాక్ పనులు శరవేగంతో జరుగుతున్నాయి. అద్దంకి రోడ్డులోని సంస్కృతి విద్యాలయం, డ్రీమ్స్ హౌమ్ వెంచర్ సమీపంలో గల రైల్వే కట్టపై రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం





అలాగే రైల్వే ట్రాక్ నిర్మాణం పనులు పనులు అతివేగంగా జరుగుతున్నాయి. మార్చి నెలాఖరు నాటకి రైలు పట్టాలు ఏర్పాటు పనులు కూడా పూర్తి అయి రైలు ట్రైల్ రన్ కూడా జరిగే విధంగా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే రైలు టికెట్స్ బుకింగ్ రూమ్స్ అలాగే టాయిలెట్ గదులు నిర్మాణం పనులు అదేవిధంగా మరికొన్ని నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే రైలు పట్టాలపై మెటీరియల్ రాకపోకలు నడుస్తున్నాయి. బుధవారం రైల్వే ట్రాక్‌కు సంబంధించిన మెటీరియల్ తీసుకొని గూడ్స్ రైలు వచ్చింది. దానిని చూసేందుకు ప్రజలు ఎగబడ్డారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీలోని వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో కారంచేడు మండలం స్వర్ణ గ్రామం వాస్తవ్యులు దాసి హారిక పుట్టినరోజు సందర్భంగా తండ్రి దాసి రాజేష్ (కానిస్టేబుల్, మార్టూరు) తల్లి భాగ్యలక్ష్మి, తమ్ముడు తమ్ముడు అభినవ్, తాతయ్య ఆలీను, నానమ్మ నాగమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, ఇతరులు పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని భూమనపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మిరియాల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మరణించాడు ఆ విషయం తెలుసుకున్న దొనకొండ మండల నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. రాబోవు రోజుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుగ్గెంపూడి కోటేశ్వరరావు, విప్పర్ల శేషు, విప్పర్ల వెంకట రామయ్య, సింగమనేని హనుమంతు, బత్తిన రామసుబ్బయ్య, ఎర్రగుంట్ల శ్రీరామయ్య, ఎర్రగుంట్ల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరకొండ తిరునాళ్లు విజయవంతానికి పరస్పరం సహకారం అందించాలి

### చీరాల డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ 69వ వార్షిక తిరునాళ్ల విజయవంతానికి ప్రభుత్వ శాఖల అధికారులు పరస్పరం సహకారం అందించాలని చీరాల డిఎస్పి బేతపూడి ప్రసాద్ అన్నారు. తిరునాళ్ల రెండవ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం సాయంత్రం టిటిడి కళ్యాణ మండపం నందు జరిగింది. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన సహాయ కమిషనర్ సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ



కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో తిరునాళ్లల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదన్నారు. ప్రబలపై నిర్వహించే కార్యక్రమాలతో సహా ముందస్తుగా పోలీసులకు తెలియజేసే అనుమతులు పొందాలని సూచించారు. తిరునాళ్లను పటిష్టంగా నిర్వహించేందుకుగాను సుమారు 800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్ దగ్గర నుంచి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. విద్యుత్ ఈ ఈ నల్లూరి మస్తాన్ రావు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం వాటిల్లకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే నూతన విద్యుత్తు లైన్ల ఏర్పాటు చేయడం జరిగిందని గతం కన్నా సామర్థ్యాన్ని పెంచిన మూడు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇది కాకుండా రెండు ట్రాన్స్ఫార్మర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. మోదేపల్లి వైద్యాధికారిణి డాక్టర్ నవ్య రెడ్డి మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా మొత్తం మూడు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని వీటితోపాటు ఒక సంచార వాహనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ డిఎం రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రధాన తిరుణాల రోజు అద్దంకి డిపో నుంచి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని అద్దంకితోపాటు చుట్టుప్రక్కల ప్రాంతాలైన వినుకొండ, నరసరావుపేట, పొదిలి, చీరాల, ఒంగోలు డిపోల నుంచి కూడా ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నుండి కొండపైనున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు మూడు ప్రత్యేక ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు నరసింహస్వామి దేవస్థానం ఈవో కోటిరెడ్డి తెలిపారు.

## కోడి పందాల రాయుళ్లు అరెస్ట్

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొణిజేడు గ్రామంలో కోడి పందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను టంగుటూరి ఎస్సై ఏ.నాగేశ్వం రావు బుధవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. కోడి పందాల రాయుల నుండి ఒక కోడి, రూ.2500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు బుధవారం ప్రకటనలో తెలిపారు.



## ఓటుహక్కు పై అవగాహన ర్యాలీ

పొదిలి, మేజర్‌న్యూస్ : ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా ఉపయోగించుకోవాలని కోరుతూ బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి ప్రారంభమైన




ఈ ర్యాలీ విశ్వనాధపురం సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా సిడిపిఓ సుధా మారుతి మాట్లాడుతూ 18సం దాటిన యువత యువకులు ఓటు హక్కు పొంది నిర్భయంగా తమ ఓటు వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శోభ రాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల పార్టీ నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి సమీక్ష

అద్దంకి, మేజర్ న్యూస్: పంగులూరు మండలం ముప్పవరం పార్టీ కార్యాలయం నందు కొరిశపాడు మండలం లోని పలు గ్రామాల నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.ఉదయం 10:30 కి కొరిశపాడు,11గంటలకి కుర్రవానిపాలెం, 11:30 కి రావినూతల,12 గంటలకి దైవాలరావురు,12:30కి బొల్లవరప్పాడు,ఒంటి గంటకు ప్రాసంగులపాడు, 1:30 కి రాచపూడి,మధ్యాహ్నం రెండు గంటలకు పమిడిపాడు గ్రామాల నేతలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఉంటుందన్నారు.కావున ఆయా గ్రామాల నేతలు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జీలు,బూత్ ఏజెంట్ మరియు పేజీ నేస్తం సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః త్వరలో జరగనున్న సాదారణ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని ఉపాది హామిపథం ఏ.పి.ఓ పేర్కొన్నారు. బుదవారం చీమకుర్తి మండలంలోని కె.వి.పాలెంలో ఓటు హక్కుపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఏ.పి.ఓ. ఓటు హక్కుపై ర్యాలీలో మాట్లాడుతూ ఓటు హక్కు




వజ్రాయుధం వంటిదన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం వర్థిల్లుతుందన్నారు. ఓటు హక్కును నిజాయితీగా, నిర్బయంగా వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లు నిర్బయంగా ఓటు హక్కును వినియోగించుకొనే పరిస్థితులను ఎన్నికల కమిషన్ కల్పిస్తుందన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

### – చీమకుర్తి రూరల్ సి.ఐ.దుర్గా ప్రసాదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః వచ్చే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని చీమకుర్తి సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు ప్రజలకు పిలుపునిచ్చారు. బుదవారం రాత్రి చీమకుర్తి మండలంలోని బండ్లమూడి, మంచికలపాడు



గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రూరల్ సి.ఐ.దుర్గా ప్రసాదు, ఎస్.ఐ.కృష్ణయ్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని కోరారు. ఓటు హక్కును అందరూ ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలన్నారు. గ్రామాలల్లో శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశాలల్లో బండ్లమూడి, మంచికలపాడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి జయప్రకాశ్ కాలనీవాసులు

### వైసిపికి గుడ్‌బై చెప్పి టిడిపి తీర్థం

### దామచర్ల సమక్షంలో 50 మంది పార్టీలోకి చేరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని జయప్రకాశ్ కాలనీవాసులు టిడిపిలోకి చేరారు. కాలనికి చెందిన వైసీపీ నాయకులు తుపాక్కుల శ్రీనివాసులు, బెల్లంకొండ రవి, వలసాని శ్రీనివాసులు, కేశనబోయిన రవణయ్య, మలసాని తిరపతయ్యలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు, అనుచరులు 50 మందికి జనార్ధన్ కండవాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ 50వ డివిజన్‌లో టిడిపి గెలుపుకు కృషి చేయాలని, అత్యధిక మెజార్టీ వచ్చేలా కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, బొల్లినేని వాసు, కమ్మ వెంకటేశ్వర్లు, చింతపల్లి రాంబాబు, కాంద్ర మల్లికార్జున, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంధాలయం తనిఖీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని శాఖాగ్రంథాలయం తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయ సెస్ బకాయిలు వసూలు సరిగా కావటం లేదని, వాటిపైనే గ్రంథాలయ జీత భత్యాలు ఆధారపడి ఉన్నాయని సెస్ కట్టేందుకు సహకరించాలని గ్రంథాలయ అభివృద్ధికి కృషిచేయవలెనని కోరారు. గ్రంథాలయ సభ్యత్వ నమోదు పెరిగేందుకు గ్రామ ప్రజలందరూ గ్రంథాలయాన్ని వినియోగించుకుని అవసరమైన బుక్స్, దినపత్రికలో, వార్త పత్రికలు, మాస పత్రికలు అన్నీ కూడా విద్యార్థులు, పెద్దలు, మహిళలు కూడా రీడర్ షిప్ పెంచవలెనని తెలియజేశారు. రికార్డులన్ని పరిశీలించి లైబ్రేరియన్ ధనమ్మకు సలహాలు, సూచనలు ఇచ్చారు. వేటపాలెం సారస్వత నికేతనం పరిశీలించుటకు వెళుతున్నట్లు చెప్పారు.

# నవరత్నాలు పేరుతో నట్టేట్ట ముంచిన జగన్





### శాసనమండలి మాజీఛైర్మన్ ఎంఎం షరీఫ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నవరత్నాల పేరట రాష్ట్రంలోని ప్రజలను సీఎం జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని శాసనమండలి మాజీ చ్కెర్మన్ ఎం.ఎం షరీఫ్ తెలిపారు. చందోలులోని నియాజీ గృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఆగడాలు గత ప్రభుత్వంలో ఏనాడు జరగలేదన్నారు. ముస్లీం మైనార్టీల అభ్యున్నతి కోసం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేశారని చంద్రబాబును అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. 40 సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉండి ప్రతి ముఖ్యమంత్రి పాలన చూశానని జగన్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు ఎప్పుడూ జరగలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తరువాత స్వచ్ఛమైన రాజకీయాలకు ప్రజా ప్రయోజన రాజకీయాలకు అర్ధాలు మార్చేశాడన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అని ప్రజలను అడిగి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారన్నారు. నేడు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊభిలోకి నెట్టి వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఏపీ కూడా రాష్ట్రానికి రాని పరిస్థితి నెలకొందన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు చేసి భవన సముదాయాల నిర్మాణం జరిగి అభివృద్ధి సాగుతున్న తరుణంలో సీఎం జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జరిగే అభివృద్ధి అంతా వెనక్కి తీసుకువెళ్లారన్నారు. నాటి టీడీపీ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు 70 శాతం పూర్తి జరిగితే వైసీపీ 5 ఏళ్ల పాలనలో కాలయాపన చేశాడే గానీ ప్రాజెక్టు పూర్తి జరగలేదన్నారు. సీఎం జగన్ అరాచక పాలనకు రాష్ట్రానికి కొత్త కంపెనీలు, పరిశ్రమలు రాకపోగా ఉన్న కంపెనీలు పరిశ్రములు బెదిరింపులకు భయపడి మూత వేసుకుని వెనక్కి వెళ్లిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న సహజ సిద్ద వనరులను ప్రజల ఆస్తులను, కష్టార్జితాన్ని దోచుకుంటూ మనకు అతి తక్కువగా పధకాలు అందజేస్తున్నారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో రైతు వ్యవసాయ రంగం సస్యశ్యామలంగా ఉండేదని నేడు పంటలు పండిరచే రైతు అన్నీ విధాలుగా దగాకు గురవుతున్నారన్నారు. టీడీపీ నాయకులు మీద పదుల సంఖ్యలో కేసులు నమోదు చేయటం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్ర ఆదాయం జగన్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలకే సరిపోతుందని కేంద్ర సహకారం మన రాష్ట్రానికి తప్పక అవసరం అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి, పోలవరం పూర్తి, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిలుపుకోవాలంటే కేంద్రంలో ఉన్న బీజేపీ సహకారం అవసరం అన్నారు. రాష్ట్ర ప్రజల అభ్మున్నతి కోసం భవిష్యత్తు తరాల ఉన్నతి కోసం చంద్రబాబు, పవన్, బీజేపీ రానున్న ఎన్నికల్లో బరిలో నిలవబోతున్నారని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఈఫ్తారు విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ, జనసేన సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ తదితరులున్నారు.

## శ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్టలో దామచర్ల

### స్వామివారికి ప్రత్యేక పూజలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మడనూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, పూజార్లు ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. ఒంగోలు జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, మండల టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి





### చంద్రన్నతోనే రాష్ట్రం అభివృద్ధి, ప్రజలకు సంక్షేమం

### 31వ డివిజన్‌లో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన



ఒంగోలు, మేజర్‌న్యూస్: అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. 'జనం కోసం జనార్ధన్' కార్యక్రమం ఒంగోలు నగరంలోని 31వ డివిజన్ పరిధిలో వడ్డెపాలెంలో నిర్వహించారు. దామచర్ల ఇంటింటా పర్యటించారు. మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను వారి సమస్యలను తెలుసుకున్నారు. సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివా సరావు, కొఠారి నాగేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జి షైక్ పి.వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్, 31వ డివిజన్ వల్లెపు వెంకటేశ్వరావు, రావుల పద్మజ, కుంచాల శ్రీను, జడా సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన ఒంగోలు బార్ అసోసియేషన్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు బార్ అసోసియేషన్ 2024-25 సంవత్సర నూతన కమిటీ నామినేషన్ల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. ఈ మేరకు ఎన్నికల అధికారి పి.వి.ఎస్ గుప్తా ఎన్నికల నామినేషన్ల జాబితాను ప్రకటించారు. ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి బొడ్డు భాస్కరరావు, గోకనకొండ శ్రీనివాసరావు, నాగిశెట్టి మోహన్ దాస్, నూతలపాటి ఇన్నయ్య బాబు, పురిణి శివ వెంకట సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్ష పదవికి మోటుపల్లి వీర వెంకట శేష వేణు గోపాల్, సలగల జగజ్జీవన్ రావు, మహిళా ప్రతినిధి పదవికి కాకర్ల ఆదిలక్ష్మి, తెలగతోటి జ్యోతి, ప్రధాన కార్యదర్శి పదవికి దువ్వూరి నాగేశ్వరరావు, ఏల్చూరి సురేంద్ర బాబు, సంయుక్త కార్యదర్శి పదవికి చందవరపు సురేష్ బాబు, సానికొమ్ము రామిరెడ్డి, గ్రంథాలయకార్యదర్శి పదవికి పసుపులేటి గోపాల రావు, పెద్దిరెడ్డి వెంకటేష్, ఖజానా అధికారి పదవికి గోపిశెట్టి లక్ష్మీనారాయణ, ముద్దా హెలీనా దీపాలత, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి పదవికి నాగిశెట్టి సాంబశివరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 22న ఉపసంహరణకు తుది గడువుగా నిర్దేశించారు. ఈనెల 28న ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల నిర్వహణ అధికారులు పీవీఎస్‌గుప్తా, కెఆర్ తిమోతి పాల్, డి.ఎస్.కె.చక్రవర్తి బి.శ్రీనివాసరావు, ఎస్‌కే సంధానీలు పాల్గొన్నారు.